కీర్తి శేషులైన శ్రీ కందుల శ్రీమన్నారాయణగారి జ్ఞాపకార్థమై ప్రచురింపబడుచున్నది.

సంపుటము. II | జూన్ 1912. | సంచిక. 2.

# మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములం జర్చించు

## సచిత్ర మాసపత్రిక.

రాజమహేంద్రవరము

పత్రికా సంపాదకులు

నాళము కృష్ణారావు

సత్యవోలు అప్పారావు.

సత్యవోలు అప్పారావుచే
శ్రీవిద్యానిలయ ముద్రాశాలయందు
ముద్రింపించి ప్రకటింపబడియె.

రాజమహేంద్రవరము.

1912.

# విషయములు

## I. పద్యములు.


1. ఆనందశతకము — సూరాబత్తుల సూర్యనారాయణగారు.
2. ఆర్యసూక్తిముక్తావళి
3. అరుంధతి — మంగిపూడి వేంకటశర్మగారు.


## II. సారస్వతము.


4. అనాథాభ్యుదయము — కవుకొండల వేంకటరావుగారు.
5. పున్నాబాయి — సత్యవోలు అప్పారావుగారు.
6. వెన్నెలలోనిముచ్చటలు
7. ప్రభావతి — సూరాబత్తుల సూర్యనారాయణగారు.


## III. కృషిపరిశ్రమాదిశిల్పవిద్యలు.


8. క్రొవ్వత్తులు — కందుల శ్రీమన్నారాయణగారు.
9. ఆవిరియంత్రశాస్త్రము


## IV. మతము—సంఘము.


10. బ్రహ్మసమాజచరిత్రము — పులగుర్తి సుబ్బారావుగారు.
11. దేవేంద్రనాథచరిత్రము — అత్తిలి సూర్యనారాయణగారు.
12. శ్రీరామజననకాలనిర్ణయము — పండిత పెండ్యాల సుబ్రహ్మణ్యముగారు.


## చిత్రపటములు.


జానకీవిలాపము.

శ్రీరాజా రామమోహనరాయలు.

శ్రీమహర్షి దేవేంద్రనాథటాగోరు.

శా. నానాజాతులు స్థానభేదములు విన్నాణంపుగంధర్వనుల్
జ్ఞానాకారంగులు గల్గుజీవసమితిన్ జన్మింపఁగాఁ జేసి తా
నీ నేర్పున్ బొగడంగ నేరితర మౌ? నిక్కంబు నీభక్తుఁడన్
హానిం బాపి యొసంగు రక్షణము నా కానందతేజోమయా.

మ. జనకుండై తండ్రి యొసంగుసంపదను వేశ్యన్ మూడి సర్వంబుఁ గో
ల్పడురీతిన్ బ్రకృతిపరిభావనశతన్ బాలింపకం బాసుఖం
బిడుదుష్పాపాగ్యములన్ మనిన్ జొనిపి నే నేవేళ దుఃఖింతు, స్వా
యడలున్ బాపియు శాశ్వతాసుఖము నివ్వానందతేజోమయా.

శా. ధారల్ గట్టి యనారతంబు పడుచున్ దైవాఱు నాకానలో
దారిన్ బోయెడుపాంథు డష్ట గృహమున్ దాఁ గోరున, ట్లేను సం
సారంబందు పరియాస కోర్వకరయ పాపిశ స్త్యంబునన్ నెట్లు ని
న్నారాధింతును నన్నుఁ గావఁగదవే! యానందతేజోమయా.

మ. చెడుబుద్ధుల్ హరియింపఁజేసి, మదిలోఁ జీకాకు బోఁగొట్టి, యిం
పడరన్ జగ్తములోనిచింతలను బాయన్ద్రోసి, పాపంబులన్
వెడలన్ జోపి, యపేక్షఁ బాపి, తెలివిన్ బెంపొందఁగాఁజేసి, నీ
యడుగుల్ పారిపుగఁ జూపి, ప్రో[illegible]గదవే! యానందతేజోమయా.

శా. యోగంబుల్ జపతీర్థముల్ వ్రతకథల్ యాత్రల్ సమారాధనల్
భోగంబుల్ ధనదానముల్ జలకముల్ మొక్కుల్ నివేదించుటల్
జాగారంబులు వీనిమూలమున మోక్షం బెట్లు రాఁజాలు? నీ
దౌగారామునఁ గాక భక్తవరదా! యానందతేజోమయా

మ. పురుషార్థంబుల నిచ్చి ప్రోచుకరుణాపూర్ణుండ నం చెంచి నే
నిరతంబున్ భవదీయనామభజనన్ నిష్కామినై చేయుదున్,
దురితంబుల్ దరిఁ జేరకుండఁ గృపతో దూరంబు గావించి నా
యరిషడ్వర్గముఁ బాపి కావఁగదవే! యానందతేజోమయా.

శా. నీవే దిక్కని నమ్మి నీమహిమలన్ నిత్యంబు సంప్రీతితో
భావంబందు తలచుచుందును కృపాపారీణ! నా మొఱ్ఱలన్
నీ వాలించి మనోవ్యథల్ గెడపుచున్ నిశ్చింతునిన్ జేయలే
వా? వంచించుట బాడియే? మనుపవే! యానంద తేజోమయా.

మ. ఘనకారుణ్యవిశేషతన్ వెలయుచున్ గత్యంతరం బీవ యై
మనుపంజాలుదు వంచు నమ్మికొని నీమం బొప్పఁగా నెప్పుడున్
నిను నర్చించెడు సజ్జనావళికి నెంతే నాపదల్ వాపు దో
యనఘా! ప్రోవవె నీదు సేవకుఁడ నే నానంద తేజోమయా.

శా. ఊహింపన్ వెత కాలవాల మయి ప్రత్యూహంబు గావించు నా
మోహభ్రాంతిని జిక్కి మానవుఁడు సమ్మోహంబుతోఁ దుష్కృమన్
ద్రోహంబు ల్పచరించుచున్ నియత మాత్రోక్తిన్ విడంజేసి తా
న్నాహా! కాలునిచేతఁ గూలుఁదుర కో యానంద తేజోమయా

మ. నిగమంబుల్ వినుతింపఁ జాలవు గదా నిక్కంబుగా నీకథల్
జగతీచక్రములోనిపండితులకున్ శక్యంబె వర్ణింప? నేఁ
దగ నం చెంచక చెప్పఁ బూనితిని తండ్రీ! యుపేక్షించి త్రో
యగఁ బో కజ్ఞుఁడ నన్నుఁ బ్రోవఁగదవే! యానంద తేజోమయా.

శా. నీకారుణ్యము నీమహామహిమ నీనిర్దోషచారిత్రముల్
నీకాలానుగుణప్రవర్తనయు నీసక్కంపుసద్భావముల్
నీకే చెల్లుఁ గదయ్య పుణ్యపురుషా! నిర్ముక్తులం జేసి మా
యాకాంక్షల్ పరిపూర్తిఁ జేయఁగదవే యానంద తేజోమయా.

మ. జడభావంబున సంచరించుతతి నిశ్శంకన్ సదా పూనికన్
దుడుకుల్ పెక్కు లొనర్చి కావరమునన్ దుష్టుండ నైనాఁడ; నా
యెడ గారుణ్యకటాక్షవీక్షణముతో నెగ్గుల్ దొలంగించి, యే

శా. ఓనిష్కల్మష! యోపురాణపురుషా! యోసచ్చిదానంద! యో
దీనోద్ధారకకృపాబ్ధి! వేదవినుతా! దివ్యప్రభాభాస్కరా!
యోనవ్యప్రతిభాసమంచితమతీ! యోభక్తసంధాయకా!
జ్ఞానాధీన! ప్రపంచరక్షకమణీ! యానందతేజోమయా!

మ. అజ! ప్రాపంచకచర్య కొందఱకు గ్రాహ్యంబైన యీ మేదినీ
సృజకర్తన్ నిను మానిషుల్ లెడపన్ జింతింపలేకున్నచో
నిజమా నీమహిమాతిరేకము గనన్ నేనెంత? నీ వింతకున్
యజమానుండవు గానఁ బ్రోవవలె నన్నానందతేజోమయా.

శా. నాయంబు న్విడనాడి ముష్కరమునన్ నత్తాడుచున్ సౌమ్యమై
యేయజ్ఞానఁపుఁగార్యముల్ సలుపఁగా నింతేని భీతిల్ల; రా
మాయోపాయవిధానజీవనులదుర్మార్గంబుఁ బోఁద్రోలి యీ
యాయాసం బుడిగించు లోకమున కోయానందతేజోమయా.

మ. జలధిన్ దాటఁగఁబూనుమానవునకున్ జర్చింపఁ బోతంబు గా
వలె, సంసారపయోధి దాటి సుఖులై వర్ధిల్ల నీప్రేమ గా
వలయున్ దానికి పూన్కిమై నిను మదిన్ భావించి సేవింతు నీ
'యలఘుప్రేమ లభింపఁజేయఁగదవే! యానందతేజోమయా.

శా. ఘోరంబైనసుఖంబు లేదు తలపన్ గోటానకోట్లై విధిన్
వారింపందగనట్టిచిక్కులెపు డాపాదిల్లు సంసారమం
దేరీతి న్నిను జేరి నీకరుణ నే నే సేవ గావించుచో
నారాటంబు దొలంగునో తెలుపవే! యానందతేజోమయా.

మ. భవబంధంబులఁ జిక్కి నీచ మగుత్రోవన్ బోవుచున్ దూలుచున్
వివరింపన్ బహుళంబు లౌవెతలతో వేసారుమాబోంట్లకున్
భవదీయం బగుసత్కృపారసఝురుల్ ప్రాప్తంబు గాకున్నచో

ఆ న ం ద శ త క ము

శా. ఆలోకింపను నెంతమాత్రులను దోయంబుల్ గొనన్ బూన్కితో
గాఢానందం జనరానిపట్టును దగన్ గాసిల్లుటెక్కట్టు నూ!
నేమీ లింతేనియు లేనిదానికయి కామింపంగరా దందుఁ దా
నాలోచించుక మానవుల్ విపరుగా! యానందతేజోమయా.

మ. రమణీయాంగసుభాగ్యలక్ష్మిఁ గని తా రంజిల్లలే కంధకా
రములో నిల్చెదివాంధమట్లు, పరిజనీపరిజ్ఞావిశేషం బెఱుం
గమిఁచే వీడి యవిద్యలోఁ దవిలి చీకాకొందుమన్ రోయఁబో
రమలాత్మా! యది సౌఖ్య మన్నభ్రమతో నానందతేజోమయా!

శా. వాలాయంబు మదాంధతన్ నడుముమన్ బాపాత్ములౌ మేము ని
న్నేలీలం దెలియంగ నేరనము తండ్రీ! మమ్ము రక్షింపవా?
బాలు ర్వ్యాధిని దిక్కులే కడలుచున్ బాధింపబడ్డప్డు తా
మాలోకించి పితల్ సహాయపడరా? యానందతేజోమయా.

మ. సుఖమెంతేఁ గల దందు పామరతచే సుంతైన యోజింపకే
ముఖ మే లేనివికారమోహవశతన్ ముప్పొంది పాడైతి; న
న్నఖిలీకారముఁ జేయుదేని నరకార్ణోరాశిపాలౌదు ను
మ్మఖిలాత్మా! యెటు గాచెదో కరుణమై యానందతేజోమయా.

శా. పరిత్యాసక్తిని మంచిచెడ్డ లెవియున్ బాటింపకే గర్వినై
నిత్యం బీయిహసంపదన్ మురియుచున్ నిశ్చింతతో నుంటి; నే
సత్యం బైనపదం బెఱుంగమిగదా సంస్తుత్యా! పాడైతి, న
న్నత్యర్థం బగునీకృపన్ మనుపవే! యానందతేజోమయా.

మ. కమనీయంబుగఁ దోఁచు లౌకికసటనన్ గామించి భోగంబె పె
క్షముగా నమ్మి సతీసుతాదియుతుఁడై సౌఖ్యం బిదే యందు దే
హాను సార్థం బగు నందు మత్తుఁ డఘు మాయన్ జిక్కు మాహాత్ముఁ; డో
[illegible]

మ. విలసద్ధర్మవిశుద్ధసత్త్వులు వయోవృద్ధుల్ గుణాగ్రియబు
ద్ధులు మధ్యస్థులు కార్యనిర్ణయసమర్థుల్ మానమాత్సర్యదూ
రులు నాఁ జాలినవారిపల్కులకు వైరుధ్యంబు గావించున
జ్ఞులు భూనాథుల కాప్తులుగా సఖులునై శోషింతు రత్యంతమున్. 94

క. అరయఁగ విషయము లెంతయు, దురంతములు వానియందుఁ దొడరినఁ జేటుం
బొరయుదురు దొడరకున్నను, బరమపదవి యమ్మహానుభావులకు నగున్. 95

తే. వాఙ్మనఃకాయములు శౌచవంతములుగ, జేసికొని యనహంకారశీలశాంత
బుద్ధి యై నిరపేక్షతఁ బొంది యఖిల, భూతదయ గల్గి మెలఁగంగ బోధ మొందు 96

క. క్షమయును సత్యంబును శౌ, చమును సుధర్మములు బ్రహ్మచర్యం బత్యు
త్తమధర్మము వానికిఁ జి, త్తము నలవఱుపంగవలయు ధైర్యము పేర్మిన్. 97

తే. అర్థవంతుఁడై భోగంబు లనుభవించు, చున్న యప్పుడ యిది యిట్టు లుండనేర,
దస్థిరమ తాను లోనుగా ననియెఱుంగు, నతఁడు వగఁ బొందఁ డేనియెల్లైన నధిప. 98

క. ప్రాజ్ఞుఁడు రమించు నొక్కెడ, ప్రాజ్ఞుఁడు పెక్కండ్రఁ బ్రీతిఁ బరఁగఁగఁ జేయున్
బ్రాజ్ఞుఁడు బలవంతుం డగుఁ, బ్రాజ్ఞుఁడు కలహమునఁ దొట్టుపడక తొలంగున్. 99

క. దోష మరసి కామంబును, రోషంబును లేక తగినరూపునఁ జేయం,
బోషక మగు ధర్మమునకు, నైషమ్యవిహీన మైనపథము గుమారా. 100

క. విమలజ్ఞానముఁ దపమును, దమమును ద్యాగంబు శాశ్వతపరమానం
దములకు మూలము లండ్రు ని, జముగాఁ గైకొండ్రు విదియ ప్రసన్నవివేకుల్. 101

క. జ్ఞానంబు నాశ్రయించిన, వానికి నేపనులఁ గీడు వాటిల్లదు ప్ర
జ్ఞానరహితుండు కామా, ధీనతమెయిఁ గర్మసమితిత్రిప్పలఁ జిక్కున్. 102

క. విను మచిరవృత్తిఁ జేసిన, పని కర్తకు నావహించుఁ బశ్చాత్తాపం
బనఘా! చిరభావితము, ద్ధనిరూపణకృతము శుభముఁ దేజముఁ దెచ్చున్. 103

క. కార్యవిచారము చిరముగ, ధైర్యముతో నడపవలయుఁ దత్తత్క్రియలం
దార్యుఁ డనార్యుఁడు వీఁ డని, యార్యులు సేయుదురు నిశ్చయంబు దిరముగన్ 104

క. మిత్రత్వము శత్రుత్వము, బాత్రతయు నపాత్రతయును బరికించు నుచా
రిత్రుఁడు చిరతరగణనా, సూత్రితముగ దాన నెల్లశుభములు నొందున్. 105

చ. వినయము విద్యయుం గలుగువిప్రునియందును గోవునందు నొ
ప్పు నెఱయుహస్తియందు నొకపోకకుఁ బోవనికుక్కయందు దా
ని నడిచి తెచ్చి వండి తినునీచపుమాలనియందుఁ దుల్యద
ర్శనులు దదంతరాత్ముని నిరంజనునిం గనునట్టిపండితుల్. 106

క. రాజునకు విజయమూలము, రాజితమంత్రంబు సుస్థిరంబుగ దానిన్
రాజాన్వయ! రక్షింతె ధ, రాజనులకుఁ గర్ణగోచరము గాకుండన్. 107

క. నానావిధరణవిజయమ, హానిపుణు లవార్యవీర్యు లనఁ దగువారిన్
సేనాధ్యక్షులఁ జేసితె, నీనమ్మినవారి మాననీయుల హితులన్. 108

క. చోరభయవర్జితముగా, ధారుణిఁ బాలింతె యధికధనలోభమునం
జోరుల రక్షింపరుగా, వారలచే ధనముఁ గొని భవద్భృత్యవరుల్. 109

క. ధరణీనాథ! భవద్భుజ, పరిపాలిత యైనవసుధఁ బరిపూర్ణములై
కర మొప్పుచున్నె చెఱువులు, ధరణి నవగ్రహభయంబు దనుకక యుండన్. 110

క. పంగుల మూకాంధుల వికలాంగుల వృద్ధ బాంధవుల దయం బ్రోతె భయా
ర్తుం గడిఁదిశత్రు నైనను, సంగరరంగమునఁ గాతె శరణం బనినన్. 111

క. కృత మెఱిఁగి కర్త నుత్తమ, మతుల సభల సంస్తుతించి మఱవక తగ స
త్కృతి సేయుదె కృత మెఱిఁగెడు, పతివై జగజ్జనులనెల్లఁ బరిపాలించున్. 112

క. పరికించుదె బాహ్యాభ్యం, తరజనములవలన సంతతము నిజరక్షా
పరుఁడ వయి పరమహీశుల, చరితము వీక్షింతె నిపుణచరనేత్రములన్. 113

క. తెలియఁగ విద్వజ్జనము, ఖ్యులతోడ నశేషధర్మకుశలుఁడ వయి యి
మ్ముల లోకవ్యవహార, మ్ములు దయఁ బరికింతె నిత్యమును సద్బుద్ధిన్. 114

చ. బహుధనధాన్యసంగ్రహము బాణశరాసనయోధవీరసం
గ్రహము నిరంతరాంతరుదకంబులు ఘాసరసేంధనౌఘసం
గ్రహము ననేకయంత్రములుఁ గల్గి యసాధ్యము లై ద్విషద్భయా
వహము లనంగ నొప్పునె భవత్పరిరక్ష్యము లైనదుర్గముల్. 115

ఉ. వదలక బుద్ధి నంతరరిపర్గము నోర్చి జితేంద్రియుండ వై
మొదలన దేశకాలబలయుక్ మతి దైవంబలఁబుఁ గల్గి భూ
విదితబలాండ వై యహితవీరుల నోర్వఁగఁ జూత్సహింతె ధు
ర్మదమలినాంధచిత్తులఁ బ్రమత్తుల నింద్రియనిర్జితాత్ములన్. 116

తే. శ్రుతనీతికిఁ గ్రమములుగావు నూనె, నిశ్రుతియూను జూదమును ధర్మనిత్యు లైన
వారి కీరెండు వర్జింపవలయు నెందు, బాపవృత్తంబు జూదంబు పార్థివులకు. 117

ఆ. కుటిలమార్గ లయినకుత్సితకితవుల, తోడఁ గడఁగి జూద మాడఁ జనదు
దానఁజేసి యర్థధర్మవివర్జితు, లగుదు రెట్టివార జగములోన. 118

తే. తగిలి నిత్యంబు నేకాంతధర్మశీలుఁ, డగుట యుక్తమై పురుషున కట్టిహాని
వెలయ నర్థకామంబులువిడుచుఁ బ్రాణి, విగతసుఖదుఃఖములు రెండుఃదుముసట్లు 119

క. అరివరుల నోర్చి సాగర, పరివృతభూచక్రి మెల్లఁ బాలింపు ప్రజా
పరిపాలనంబుకంటెను, ధరణీశ! విశేష మొండు ధర్మువు గల్లదే. 120

చ. అలఘుగుణంబులం దధిపుఁ డైనమహాత్ముఁడు రాగకోపమా
యలఁ బడి యక్షమావివశుఁ డై యచిరాంశులతావిలాసచం
చల మగులక్ష్మి కాసపడి సత్యము ధర్మువుఁ దప్పి సత్సభా
వలిఁ దగువారియొద్దఁ దగుబాఁడయి సద్విధి నుండ నేర్చునే. 121

క. వగవఁగ సాంగోపాంగము, లగునాలుగువేదములయు నధ్యయనము పో
ల్పఁగ నొక సత్యముతో నైన, దగునే యెవ్విధియును బోలవట్టు సత్యంబున్. 122

తే. జనులు నిగ్రహానుగ్రహశక్తుఁ డైన, రాజుశాసనమునఁజేసి రమణతోడ
నోలిఁ దమతమమర్యాద లొక్కనాఁడుఁ, దప్ప నోడుదు రిమ్మహీతలము నందు. 123

క. కడుకొని కడుదుఃఖము లై, నెడ నుచితమె యాత్మనింద యెయ్యెడల మనం
బడలక యేకాకృతి నె, ప్పుడు నుండుట నూనె పురుషుపురుషార్థ మిలన్ 124

క. ఈలోకము యగుఁ గొందఱు, కాలోకము కొందఱున్న నిహంబును బరమున్
నే లగు గొందఱు కధిపా, యేలోకము లేదు వినవె యిలఁ గొందఱకున్. 125

చ. ధనములు చాలఁ గల్గి సతతంబును నింద్రియవాంఛ సల్పుచున్
మనమున నెన్నఁడున్ సుకృతమార్గము పొంతము బోక లోభమో
హనిరతబుద్ధులై తిరుగునట్టిజనుల్ పరలోకసౌఖ్యముల్
గనుటకు నేర రిప్పటిసుఖంబులు మే లయి తోఁచు వారికిన్. 126

క. అరులు మిగులఁ గొని రాజులు, నరులకు నెంతయును భయ మొనర్తురు ధరణీ
సురులు గడఁగి వాణిజ్యముఁ, గరిసనమును జేయఁ గలరు కలికాలమునన్. 127

సీ. సత్యంబు నరులకు సంక్షీణ మగు, సత్యహాని నాయువు గడు నఱిగి పోవు
నాయువు దఱిఁగిన నల్పంబు లగు విద్య, లల్పవిద్యుల విమోహంబు మిగులు
మోహంబువలనఁ బై మునురు లోభంబు, లోభావేశమునఁ గాను మగ్గలించుఁ
గామంబు పెంపునఁ గడఁగుఁ గ్రోధంబు, క్రోధంబున వైర మెంతయును బెరుఁగు
వైరమున నశేషవర్ణులు నన్యోన్య, పీడ సేయుచును విభిన్నబుద్ధి
నొక్కఁ డొకనిమేర నుండక వర్ణసం, కరము సేయఁ గలరు కలియుగమున. 128

క. జపనియమస్వాధ్యాయ, ప్రపంచములు విడువఁ గలరు బ్రాహ్మణులు జనా
ధిప! శూద్రులు విప్రులతపః, క్షపితులు గాఁ గలరు వినవె కలికాలమునన్. 129

క. రసగంధవర్ణ్యంబులు, పస చెడు సస్యంబు లల్పఫలము లగు మహిం
బసిపాఁడి దఱుఁగుఁ దరువులఁ, గుసుమఫలంబులును గరము గొంచెంబు లగున్. 130

మ. ధరణీరక్షణ మాచరింపక నృపుల్ దర్పంబునం బల్మితో
హరులై సాధుల దోఁచి చేకుఱుతదీయస్త్రీధనక్షేత్రముల్
హరియింపం గలవారు దారుణతరంబై పెల్లు చెల్లుం బర
స్పరవైరంబు ధరాతలేంద్రులకు విశ్వప్రాణినాశంబుగన్. 131

క. క్రమమున రాష్ట్రములును నగ, రములును నాశంబు నొందు రక్షాచ్యుతులై
భ్రమియింతురు జను లతిదు, ర్గమగిరిసరిదంతికములఁ గడు నాతురులై. 132

క. హేతుప్రత్యయవాదవి, చేతనులై వేదనింద సేయుచును మఖ
వ్రాతంబులు వ్రతములుఁ బెడఁ, బాతురు దుర్మార్గకర్మపరులై విప్రుల్. 133

క. శ్రుతిధర్మంబులు శూద్రులు, ప్రతిభం జెప్పంగ వినుచు బ్రాహ్మణజాతుల్
ధృతి సెడి తత్సేవకులై, యతినిందితకర్మకారు లయ్యెద రధిపా. 134

(భారతము.)

# ద్వితీయ రంగము.

[పురవీథిని సంచరించుచు వితంతువు ప్రవేశించును.]

మ. ఘనకార్యంబులఁ బూన్కితోడ సలుపంగా నెంచుటే కష్ట, మెం
చినవానిన్ సమకూర్చుమార్గముల నీక్షింపంగఁ గష్టంబు, రెం
డును జేకూర్చిన దానికిం బరులు తోడ్పడం జూపఁ గష్టంబు, కా
వున నమ్మూడును కార్యసాధకుల కేపార్ద్రున్ గడున్ ముఖ్యముల్

వానిలో నెద్ది లేకున్నను ఫలసిద్ధిఁ బడయుట దుస్తరంబు. నామనంబునఁ బొడమినసదుద్దేశములకు నామిత్రు లెల్లరు సాహాయ్య మొనర్తు రనియు, వా రందఱు నన్ననుసరింతు రనియుఁ బుట్టెడాసతో నుంటిని. కాని తొల్లి ప్రగల్భంబులు పచించిన వా రెల్ల రొక్కరొక్కరె యిప్పుడు వెనుదీయుచున్నారలు.

సీ. "పరులపాలనమున బ్రతికెడునబలకుఁ జిక్కునే యట్టిసుస్థిరయశంబు?
చంచలమతితోడ జరియించుజవరాలి కబ్బునే యట్టిమహార్జవంబు?
మౌఢ్యాంధకారనిమగ్నురా లగుముగ్ధ కందునే యట్టివిద్యాధనంబు?
గృహకృత్యములు సేయ సృజియింపఁబడుస్త్రీకిఁ గల్గునే యలకళాకౌశలంబు?"
అనుచు సఖు లొక్కరొక్కరె యరసి నన్ను నేను ముదమున వాక్రుచ్చువాని కెల్ల
నెదురు పల్కుటే కాని నామదికి ధైర్య మించుకంతయుఁ గొల్పంగ నెంచ రకట
నాతోఁ గలసి మెలసి నామనం బెఱిఁగినతోడిచేడియలె యిట్లనుచుండఁ బెఱ
తెఱవల నెంచ నేల? నాయుద్దేశంబుల సంపూర్ణముగ గ్రహింపకయె, దారిని నేఁ బోవుచుండ, నన్ను జూచినయమ్మలక్కలు,

క. "ఇది విద్యల నేర్చెను నఁట! యిది నీతులఁ గఱపు నంట! యింతిరో! వింటే!
యిది సభలఁ బల్కు నఁట! యియ్యది దేశము నుద్ధరించు నఁట గనుఁగొంటే!"
అని గుజగుజలు వోవుచు నన్ను జూచి దిసంతులు గొట్టసాగిరి. మఱియుఁ గొందరు,

క. "ఇత్తరుణి సేయుకార్యము లెత్తెఱఁగున మాతృదేశవృద్ధి నొనర్చున్?
తిత్తిరిపోతము దనకా లెత్తినమాత్రన గగన మెందు నిలచునే?"

అనుచు నన్నెక్కసక్కెము లాడ దొడంగిరి. అక్కటా! ఇట్టిసంఘజలధిలో బడి దరిం జేర నీదులాడువారి కెంతయుం గష్టము గదా! అట్టివారికి ధృతి యనునావయే యాధారము. దైవ మనుగాలియే ప్రాపు. అయినను నే నిప్పు డొనర్పంబోవునది సంఘదూష్యంబు కాదు. నీతిబాహ్యంబును గాదు. మతనిషిద్ధంబు కాదు. లోకవిరుద్ధంబును గాదు. తద్విషయంబున నీస్త్రీ లింతభీతి నొంద నేల? ఒకవేళ దీని నొనగూర్చు పద్ధతు లవసంబనీయములు కావని తలంచి రేమో? అందునకు నేం గూర్చినపద్ధతికూడ పరిష్కృతము సుకరంబే. తీర్థయాత్రాపరులవలెం గొందఱుస్త్రీలు బయలువెడలి యా యా దేశంబుల నున్నవిశేషంబుల నారయుచు నక్కడక్కడ గొన్నిదివసంబులు వసించుచు నేయేవిద్యాలయం బెవ్వారి కెయ్యవి యుత్సాహము గొలుపునో వారు వాని నేర్చికొని తిరిగి వచ్చి యావిద్యల సులభసాధనంబుల వెల్లడిచేయుచుండుటయే నాయాశయము. దీనిం గూర్చి యింతదనుక నాచెలులలోం జాలమంది నడిగితిం గాని వారిలో నొక్కరును,

క. ఇదె నీతో నే నరుదెం। చెద, నీమార్గంబుం బూనం జెల్లు నటంచున్
మునమున సంసిద్ధం బగు। ముదితే యొకర్తుకయు నాకుం బొడసూపదుగా!

అయిన నీస్త్రీల నాడ నేల? వారి నజ్ఞానవతులుగ నొనర్చినపురుషుల ననవలయు.

సీ. విద్యాధురీణ యా వెలంది గృహంబునం గరము నొప్పారుం జూకాంతికరణి
విద్యాధురీణ యా వెలంది నాథునియందుం బొలుపొందు దక్షిణభుజముకరణి
విద్యాధురీణ యా వెలంది యాత్మజులకుం బచరించు భవ్యకల్పకముకరణి
విద్యాధురీణ యా వెలంది దేశంబున దీపించు మాణిక్యదీప్తికరణి
నంచుం బూరుషుం డాత్మలో నరయలేక। పడతి నజ్ఞానవారిధిం బడంగం ద్రోచి
నిజగృహంబును దేశంబు నిఖిలధరణి। నంధకారబంధురంబుగ నందంజేయు

కావున నిట్టిపురుషులయనుమతిం గొని నాయుద్యమంబునకు స్త్రీ లెట్లు తోడు పడంగలరు? (అని యొకగృహమును సమీపించి) అయినను నిన్న నీగుణవతి నామార్గము ననుసరించెద నని వచించినది. కావున నామె నరసెదంగాక! (అని తలుపుం దట్టుచు) చెలీ! గుణవతీ! గుణవతీ! (అని పిలిచి) ఏమీ! సిద్ధముగ నుంటివా? మీవార లంగీకరించిరా? ఆ! సంతోషము! పరమసంతోషము! నేడు గదా సుదినము!

(అనుచు గుణవతి తలుపుం దీయ లోనికి నిష్క్రమించును.)

# తృతీయ రంగము

[వేఁగోకపురమున నొకసత్రమందు వితంతువు ప్రవేశించును.]

మ. కడుఘోరం బగునాత్మహత్య నపుడే కావించి జీవంబుఁ గో
ల్పడఁగన్ బాల్పడియుంటి నేని యిటు లీవైచిత్ర్యముల్ గాంతునే?
పడయన్నేర్తునె సర్వపుస్తకలస త్ప్రజ్ఞానవైదుష్యమున్?
నడపంజాలుదునే స్వధర్మవిధులన్ నాకోర్కె లీడేఱఁగన్?

ఆహా!

సీ. దేశదేశంబులఁ దిరిగి వచ్చితిఁ గాని, తిరిగినకొలఁదిని తిరుగుటకును
నతివిచిత్రంబుల నరసి చూచితిఁ గాని, యరసి చూచుకొలంది నరయుటకును
సద్గ్రంథరాజముల్ చదువఁగల్గితిఁ గాని, చదువఁగల్గుకొలందిఁ జదువుటకును
నిఖిలపరిశ్రమల్ నేర్వఁజాలితిఁ గాని, నేర్వఁజాలుకొలంది నేర్చుటకును
నాస లెదలోనఁ గ్రమముగా నధిక మగుటె! కాని సంతృప్తి నిసుమంత గాంచ నైతి
నదమలజ్ఞానఫలంబులఁ జవులుగొన్న! మానసంబులు సంతుష్టిఁ గానఁ గలవె?

అయినను, జ్ఞాన మెంత సముపార్జించినను,

క. తనజ్ఞానము లోకమునకుఁ! బనివడి బోధింపకున్న ఫలముం గలదే?
యనుభవమున నెచ్చింపని! పినుఁగు గడుం గూడఁబెట్టువిత్తం బరయన్

నేను మొదట బయలుదేఱినపుడు నావెంట గుణవతి యొక్కతెయె వచ్చినది. ఇప్పుడు క్రమక్రమంబుగ నాతో వచ్చినవారిసంఖ్య యెంతయు వృద్ధి యయ్యె. వార లెల్లరుఁ దాము నేర్చినవిద్యలఁ బరిపూర్ణు లై సిద్ధమనోరథు లైరి. ఒక్కపూఁబోఁడి విద్వాంసురా లై యుపాధ్యాయినిపదవి కర్హురా లై యొప్పుచున్నది. వేఱొక్కలతాంగి యాయుర్వేదం బెల్ల నేర్చి భిషఙ్మణి కా నలరారుచున్నది. మఱొక్కవనితారత్నము గానశిల్పచిత్రలేఖనాదికర్మంబులఁ బరిజ్ఞానిధి యై వానిని నేర్ప సంసిద్ధురా లై యున్నది, ఇంకొకనారీమణి గృహనిర్వాహకత్వము శిశుసంరక్షణము మున్నగువానియందు బరిణీణయై

తోడివారల కాపట్యము కానున్నది. ఒండులలనాలలామము మహావాక్చాతురిం గాంచి తనయసమానప్రజ్ఞావిశేషమును లోకమునకుఁ బ్రదర్శింప నున్నది. నేనును సకలభాషల సమగ్రముగ నభ్యసించి యఖిలవిద్యాపారంగత నై దేశసంచారము గావించుచు నా చెలులు సేయుకార్యముల నతినిపుణతోఁ బరిశీలించుచు నచ్చటచ్చట స్త్రీసమాజముల స్త్రీవిద్యాలయముల బతనమందిరముల వితంతుశరణాలయముల నెలకొల్పుచు స్త్రీజనోద్ధారణమునకై నాయోపినకొలంది పాటుపడ సంసిద్ధురాల నై యున్నదానను.

ఆహా! కార్యసాధకుల కెప్పుడు దైవము తోడ్పడుచునే యుండునుగదా! కావున నె మాయుద్యముల నెఱింగి మాకుఁ బ్రోత్సాహము గల్గింపఁ బురుషు లనేకవిధంబుల వివిధోపకారంబులఁ జేయుచుండిరి.

సీ. వైద్యశాల నొకండు వాత్సల్యమున నిల్పె ఘనుఁ డొక్కరుండు రోగార్తులకును
విద్యాలయం బొండు వెలయింపఁ జేసెను ప్రఖ్యాతుఁ డొక్కఁడు బాలికలకు
కర్మభవన మొండు కట్టించి యిచ్చెను మాననీయుఁ డొకఁడు మానినులకు
శరణాలయం బొండు కరుణతో నెలకొల్పె ధన్యాత్ముఁ డొకఁడు వితంతువులకు
మఱియుబురమందిరంబొండువఱలజేసె। నెలమి మహనీయుఁ డొక్కఁడు నెలతలకును
ఘనులు సంఘములను బరీక్షలను బతన। మందిరంబుల నిలిపిరి మహిళలకును

వారందఱును దమతమకార్యంబుల నిర్వహింపఁ దక్షురాండ్రగుస్త్రీలఁ బంపుమని నాకు జాబులు వ్రాయుచున్నారు. మాయభిప్రాయము నదియె కావున నీదినమున మే మెల్లఱము నొకసభఁ గూడి మా కార్యభాగముల నిరూపించుకొని వారివారికి నిర్ణయింపఁబడినప్రదేశములకుఁ బోవ నిశ్చయించుకొందుముగాక! తమతమధర్మముల వహింప నుత్సాహముతో నాచెలు లెల్లరు నీసరికె సభాస్థలము నలంకరించెద రని యెంచెద. కావున నే నింక తడయరాదు.

ఉ. ఏ మెడబాసి యొంటి జరియించెద మింక నటంచు నొక్కఁడన్
మామకమానసాబ్జమున మానని చింత జనించుచుండెడిన్
మేము గ్రహించువిద్యలను మేదినియం దిటఁ జాటనుంటచే
నామనమందె యొక్కఁడ ఘనంబగుసంతస మగ్గలించెడిన్.

# అయిదవ ప్రకరణము

చ. "నిజభుజశక్తి నైనఁ, దననేర్పునఁ దంత్రి మొనర్చి యైన, న
క్కజముగ వారిపైఁ జలము గల్గినవారలఁ గూర్చియైన వై
రిజనవినాశనంబు నొనరింపక జాడ్యముచేత నున్న, భూ
భుజుని ప్రభుత్వ మెల్ల నదిప్రాంత మహీజము గాదె? భూవరా!"

కవిరాజమనోరంజనము

ఆబూపర్వతశిఖరమున మందిరమున వసియించియున్న యామానవతి వీరసేనుఁడు చెప్పుసందేశముల విని సంతసించి యాతని నుద్దేశించి "వీరసేనా! జయపాలుఁడు చేయు ప్రయత్నము లన్నియు నిర్విఘ్నములై సాగుగాక! ఆతఁడు తనసాన్నిధ్యమునకు మనల రావింపకున్నను మనకు తోడుపడ నున్నాఁ డని నీవు చెప్పుటచేఁ గొంత సంతసించు చుంటిని. నీవు దేవలనగరమునకుఁ బోయిననాఁటగోలె జయపాలునిచేఁ బంపఁబడిన యీ భైరవుఁడు మాకు వివిధోపచారములఁ జేయుచున్నవాఁడు. కావున మా కేకొఱంతయు లేదు. జయపాలుఁడు తనమంత్రిని దంజనపురముమహారాజునొద్దకుఁ బంపె ననియు నాతఁడు మఱల జయపాలున కొకయుత్తరము వ్రాసె ననియుఁ జెప్పితివి. ఆవిషయములు నీ కే మైనఁ దెలియునా?" యని యడుగ నాతఁ డామెతో నిట్లు విన్నవించెను.

వీర—అమ్మా! దంజనపురాధీశుం డైనవిజయసింహమహారాజు గూడ జయపాలునిమార్గమే యనుసరించెను.

స్త్రీ—ఏమీ! ఆతఁడును దనరాజ్యమున మనల నుండనిచ్చుటకు సమ్మతింపలేదా!

వీర—ఎట్లు సమ్మతించును? వారుగూడ మనపక్షముననె పాటుపడుచుండుటఁజేసి యెప్పు డేమి మూఁడునో యని శంకించిరి.

స్త్రీ—అవును. అది మనకును క్షేమమే. కాని యీవనవాసక్లేశ మనుభవింప లేక మన మిట్లు పరితపించుచుంటిమి. అన్నివిధముల నిట్టిప్రదేశములె రహస్యముగఁ జరించువారికి నివాసయోగ్యములు.

వీర—మఱియు నా మహారాజుగారు సోనిగఢసంస్థానాధిపతుల కీవిషయమును దెలియఁజేసిరఁట.

స్త్రీ—వారియభిప్రాయ మేమై యుండునో కదా?

వీర—వారికి మాత్రము మఱియొకయభిప్రాయ ముండునా? "అడవులలోఁ జరించుచున్నను వారి కేయాపద రాకుండఁ గాపాడుట మాకుఁ గర్తవ్య మనియు కొలఁదికాలములోనె సురక్షితముగ నుండుతావునకుఁ బంపవచ్చు ననియు నంతదనుక నాప్రాణముల నైన ధారవోసి వారినిరక్షింప నిశ్చయించుకొంటి" ననియు నాతఁడు వర్తమాన మంపెను.

స్త్రీ—ఆమహారాజుసందేశము మిక్కిలి మెచ్చఁదగి యున్నది. ఇట్టివీరాధివీరులు సుగుణసంపన్నులు నైనరసపుత్రులసాయ ముండ మన కేకొఱంతయు లేదు. తనభుజశక్తి నైనను దననేర్పునఁ దంత్ర మొనర్చి యైనను వైరివీరులపైఁ బగ యున్నవారిని గూర్చి యైనను శత్రుజనుల నాశముజేయుట యుచిత మనియు నట్లు చేయనివారికి జయము గలుగ దనియుఁ బెద్దలు చెప్పునూక్తులు నిజమే. ఆనీచునిపైఁ గ్రోధము నిలిపి రాజ్యమును గాపాడి సుసిద్ధులై యున్నయీరసపుత్రవీరులకు జయము కలుగు గాక! (అని వీరసేనునితోఁ జెప్పి తనలో) హృదయమా! శాంతింపుము. నీయాలమటు కొలఁది కాలములోనె తీరఁగలదు. ఈరసపుత్రులు నీకోఱికె నచిరకాలములోనె తీర్పఁగలరు. (అని ధైర్యముఁ దెచ్చుకొని యామె మఱల వీరసేనునితో నిట్లనియె.) వీరసేనా! వారు పంపుసందేశములు మన కెట్లు తెలియును?

వీర—ఈభిల్లనాయకుఁడైనభైరవునిచే వర్తమానము లంపుచుందు మని వారు విన్నవించిరి.

స్త్రీ—అవును. మనభైరవుఁ డీకార్యమును నెఱవేర్చుటకుఁ దగినవాఁడు.

భైర—అమ్మా! ఎంతటికష్టమైనను మీరు తలంచుపనుల నవలీలగఁ జేయుటకీసేవకుఁ డుండ మీరు భయపడ నక్కఱలేదు. కాని సోనిగఢసంస్థానప్రభువులసాయము మన కన్నివిధముల శ్రేయము.

వీర—అవును. జయపాలమహారాజుగారుఁ గూడ నట్లె తలంచిరి.

స్త్రీ—ఆమహారాజులకు మనము కృతజ్ఞుల మై యుండవలయు. ఎన్నఁటి కైన మనకష్టములన్నియు వారివలననె వారింపఁబడవలయు.

వీర—వారును నందునకు సంసిద్ధులై యున్నవారు. మఱియు సోనిగుట్టసంస్థానప్రభువులు మీ కొక్క విషయమును దెలుపు మని వర్తమాన మంపియున్నారు.

స్త్రీ—ఆవిషయ మే మై యుండును?

వీర—ఏమియు లేదు. బాలకునకు విద్యాబుద్ధు లుపదేశించుభారము మీపై నున్న దనియు, వాని కేయాపద రాకుండఁ గాపాడుచు సమస్తసదుపాయంబులఁ జేయుచు నేకొఱంత లేకుండఁ జేసి మఱల రాజ్యమునఁ బ్రతిష్ఠించుభారము వారిపై నున్న దనియు, దెలియఁజేయు మని మఱియు మనలఁ దగినవారియధీనమున నుంచుటకు ప్రయత్నించుటలో శక్తివంచన సేయక పాటుపడుదు మనికూడ వారు వర్తమాన మంపిరి.

స్త్రీ—విద్యాబుద్ధులు నేర్పుటకు నే నెంతదానను? దూరఁపుకొండలు నును పన్నట్లు నన్ను వారు బాగుగ నెఱుంగకపోవుటచే భ్రమించుచున్నారు.

వీర—వా రెఱుంగకపోయినను మీసాహస మైనను మీబుద్ధివిశేషమును జాటకుండునా? ఆసమయమున మీ రాపని జేయనిచో మనగతి యేమై యుండునో?

స్త్రీ—అది సాహసము కాదు. చేయవలసినదియుఁ జేయఁదగినదియుఁ జేసినదాన. అందు గొప్ప యే మున్నది?

వీర—ఎవరిగొప్ప వారికి తెలియునా? మీరు చేసినసాహసమునకు వా రనేకవందనములఁజేయుచు ననేకవిధముల మిమ్ముఁ గొనియాడుచు నున్నవారు. మీ ఋణ మెన్నటికినిఁ దీర్చికొనజాల మనియు మీకు రాజకుటుంబముపై గలవిశ్వాసమే మీకష్టముల గట్టెక్కించు ననియుఁ గూడ వారు చెప్పిరి.

స్త్రీ—వారిసాయ ముండ మన కేకొఱంతయు లేదు. భైరవా! ప్రొద్దు వోయినది. మనవీరసేనునిరాకచే సంతోషపరవశత్వముఁ జెంది యాహారనిద్రల మఱచినారము. అంబరలక్ష్మిని చిత్రచిత్రము లైనవర్ణములచే నలంకరించి వినోదించి ప్రభాకరుఁడు విహారార్థ మస్తగిరికి బోయె. కావున మనమును విశ్రమింపఁ బోవలయు. నీవు నేర్పుతో దేనె పోసి పచనముచేసిన యావెదురుబియ్యఁపుటోగిరమును గొనితెచ్చి మనవీరసేనున కొసంగుము.

అని యామానవతి పలికినపలుకుల నాలించి భైరవుఁడు వడివడి లోనికింబోయి తాను దాఁచియుంచినయాహారపదార్థములఁ గొనితెచ్చి యాతని కిచ్చెను. వీరసేను డాపదార్థంబుల నారగించెను. అనంతర మాముప్వురును బాలకుని వెంటఁబెట్టుకొని సమీపమున నున్నమందిరమును బ్రవేశించిరి. ప్రవేశించి మాటలాడుకొనుచు వారు కూర్చుండునంతలో బాలకుఁడు నిద్రించెను. అంతట కొంతవడికి వీరసేనుఁడును దూరమునుండి నడచివచ్చుటచేఁ బన్నుండినతోడనె గాఢముగ నిద్రించెను. భైరవుఁడును లేచి యామెను చూచి "అమ్మా! చీఁకటి పడినది. వనమృగంబులు విచ్చలవిడి సంచరింప మొదలుపెట్టినవి. మనకొండపై కెక్కుడుజంతువుల సంహరించుచు నీమందిరముచుట్టును దిరుగుచుండెద"నని చెప్పి మందిరమును వెడలెను. వీరసేనుఁడును బాలుఁడును నిద్రించుచుండుటయు భిల్లనాయకుఁడైనభైరవుఁడు విల్లునమ్ములు గొని మృగములబాధ దొలఁగింప నేగుటయుఁ గని యామె యేమియుం దోఁచక కూర్చుండి వీరసేనుఁడు చెప్పినమాటల స్మరణకుఁ దెచ్చుకొనుచు మహానందపరవశ యై యుండెను. అప్పుడు జామునరరాత్రి మయ్యెను. భూనభోంతరాళ మంతయు నంధకారబంధుర మై చూచువారిని భయకంపితులఁ జేయుచుండెను. ఆకసమున సంచరించు నల్లనిమేఘములలో నక్షత్రములు ప్రకాశమానము లై సానబట్టినవజ్రములవడువున మెఱయుచుండెను. ఆయుద్దండాటవిలో రాపాడినచెట్లకొమ్మలనుండి బయలుదేఱినకార్చిచ్చు భయంకరముగ మండుచు ననేకభూజముల దహింపఁజేయుచు నాఁడు వనవీరుఁడు చిత్తూరుకోటలోఁ జేసినదారుణకృత్యమువలన రోషావేశపరవశు లైనరసపుత్రులయొక్క క్రోధానలంబువగిది చెలరేఁగుచుండెను. అడవిపందులు పెద్దపులులు భల్లూకములు మున్నగుఘాతుకమృగంబులు చేయుఘీంకృతులు దిక్కుల బిక్కటిల్లి ప్రతిధ్వనుల నిచ్చుచు వినువారిగుండెలవియఁజేయుచుండెను. కార్చిచ్చులు గవియ మండుచు పెటిల్లుపెటిల్లుమనువెదురుపొదల చప్పుడు లాఘీంకృతులకు తోడై వనచరంబులఁ జీకాకుపడజేయుచుండెను. అట్లు భయంకరాకారమును దాల్చినయానిశీథసమయమున పర్వతశిఖరమున నున్న యాభిల్లుఁడు మహాధైర్యమును జూపుచు శరభశార్దూలాదిమృగంబుల సమయించుచు వర్తించుచుండ, బాలకుని ప్రక్క బన్నుండినయాపురంధ్రియు నిర్మలహృదయ యై హాయిగ నిద్రించుచుండెను.

# ఆ ఱ వ ప్ర క ర ణ ము

ఉ. శత్రుల నాజి నోర్చుటయు, సర్వభయంబులఁ బొందకుండఁగా
ధాత్రిఁ బరిగ్రహించి యుచితస్థితిఁ గాచుటయుం, గ్రియంబుతోఁ
బాత్రుల కర్థ మీఁగియును, బ్రాహ్మణపూజయుఁ జువ్వె యుత్తమ
క్షత్రియధర్మముల్ సుగతికారణముల్ విపులార్థమూలముల్

(భారతము)

సోనిగుఱ్ఱసంస్థానాధీశ్వరుం డగుమహీపాలదేవుఁ డొక్కనాఁ డుదయమునఁ గొలువు దీర్చి తనమంత్రి యగువిష్ణుశర్మకుమారుని హరిప్రసాదును రావించి యుచితాసనమునఁ గూర్చుండఁబెట్టి "వత్సా! నీపినతండ్రి యగుశివప్రసాదుఁడు తనయర్థాకృత్యమును దీర్చి కొని వీరస్వర్గముఁ జూఱఁగొనియె. నీవు బాలుఁడ వైనను ధీవిశాలుఁడ వై రాజ్యతంత్రముల నాటి తేటియు నిట్లు విచారింపఁ దగునే? మీతండ్రిగారు సురక్షితముగ నున్నవారు. వారివలననె మనరాజస్థాన ముద్ధరింపఁబడఁగలదు. మీపినతండ్రిగారు పౌరుషవంతులు చేయఁదగినదియుఁ రాజధర్మసాధన మైనదియు లోకోపకార మైనదియు జేసినారు. కావున మహామంత్రులవంశసంభూతుఁడవు పౌరుషవంతుఁడవు నైననీవు పాతకహేతు వైనట్టియు నీచ మైనట్టియు దుర్విచారమును బొందఁదగదు. రసపుత్రులతోఁ గూడి మహాయుద్ధములకుఁ బెండ్లికొమరులవలెఁ జనఁదగినమంత్రిపుంగవు లిట్లు దుఃఖించుట హాస్యాస్పదము గాదె! పిన్నవాఁడ వగుటచే లోకవృత్తము బాగుగ నెఱుంగకుండుటంజేసి యిట్లుంగలార్చుచుంటివి. కావున మనశ్శాంతి బొంది నీవలన మీవారురాజ్యము పొందఁదగిన మహోపకారముల గుర్తెఱిగి నిర్వహింపుము. శత్రుజనులు మనపైఁ గుట్రలువన్నుచు మనల నిర్మూలింపఁ జూచుచున్నా" రని హితోపదేశముఁ జేసెను. హరిప్రసాదుఁ డాపలుకుల నాలించి "రాజా! నాకు విచార మంతగ లేదు. కాని వీరజనాగ్రగణ్యుఁడు మహాబలసంపన్నుఁడు ధర్మస్వరూపుఁడు సత్యవంతుఁడు నైనవీరుఁ డన్యాయముగ శత్రురాజులచే నిర్మూలింపఁబడెఁ గదా యని యించుక చింతింపవలసి యున్నది. అహహా! నాకు చిన్నతనమున సకలకళల నుపదేశించి మహాస్త్రములఁ

ప్రసాదించి నన్ను దిగ్విజయశాలురలో నొక్కనిగఁ జేసిననాపినతండ్రి శివప్రసాదుఁడు లేనికొఱంత దీరుట యెట్లని విలపింపవలసె. ఆమహానుభావుఁడు మఱల నాకగపడు టె" ట్లని పలికి యించుక కంటఁ దడివెట్టెను. ఆపలుకు లాలించి "నాయనా! విచారింపకుము. మించినదానికి వగచి యేమిప్రయోజనము? సాహసము లక్ష్మినంటిచె. సాహసమునకు సాటి లోకములో మఱియొకటి లేదు. క్షాత్రధర్మము నెఱవేర్పనివానికి మోక్షము రాదు. చచ్చినవారినిగూర్చి విలపింపఁదగదు. శరీరము లస్థిరములు. చావు సకలప్రాణులకు నైజము. కాన నీవు మీపినతండ్రినిగూర్చి విలపించిన నేమి గలుగును? పౌరుషవంతులు విలపింపఁదగదు. దేశక్షేమమునకై ప్రాణమున కాసింపక పౌరుషముఁ జూపి పగతురఁ బరిమార్చిన మీపినతండ్రి శివప్రసాదునిమార్గము ననుసరింపుము. అంతియ గాని జేలనమున విలపించుట క్షాత్రవంతులకు లక్షణము కాదు. శత్రుసంహారమొనర్చి జనులబాధల నివారించి ధాత్రి పరిగ్రహించి బీదల దయాంతరంగంబున నాదరించి యనదల బోషించి ధర్మము ప్రతిష్ఠించి కీర్తి గాంచుట క్షత్రియధర్మము కావున నమాత్యుండవగుటచే నాధర్మము నాచరింపఁ దగినవాఁడవు. కాన నీకు విచారము తగదు. మఱియు వనవీరునిచేఁ బంపఁబడినచారులు మాఱువేసములతో ననుదినంబును మీవారురాజ్య మంతటను సంచరింపుచున్నారు. వారు సేవకులుగ బాటసారులుగ ధర్మబోధకులుగ మతబోధకులుగ సన్యాసులుగ బిచ్చగాండ్రుగ వచ్చియనుదినంబును జనులమనోభావముల గ్రహించి వనవీరునకు నివేదించుచున్నారు. నీకు నే నుపదేశింపవలసినది లేదు. కాని పెద్దవాఁడనగుటచే మీనాయనగారియనుమతిని కొన్నివచనములఁ బలుక సాహసింపవలసె. నీసన్నిధానమునకు నేర్పరియైనకొత్తపురుషుఁడు వచ్చి నిన్ను లాలనఁజేసినయెడ త్వరపడి గుట్టు వెలిబుచ్చకుము. ఆవచ్చినకొత్తపురుషుఁ డెట్టిమధురవాక్యంబుల జెప్పి మనసిచ్చి మెలంగినను వానిమాయమాటల నమ్మి చరింపవలదు. ఒక్కొకప్పు డెఱింగినవారు నీబంధుగులు వచ్చుటయు తటస్థించును. అట్టియెడ నీవు కడునేర్పుతో మెలంగవలయు. ఇట్టిదినములలోఁ దఱుచు సామాన్యులతో రాజధర్మములఁగూర్చి యోజింపఁదగదు. మంత్రిపుంగవుఁడ వైననీకు నే జెప్పవలసినది లేదు. రాజులును మంత్రులును క్షాత్రముఁ జూపి దేశము నుద్ధరింపఁ దగినవారని నీవ యెఱుంగుదు" అని మహీపాలదేవుఁడు పలుక హరిప్రసాదుఁ డావచనములసార మెఱింగి యొక్కింతమనశ్శాంతిఁ బొంది ధైర్యముఁ దెచ్చుకొని "దేవా! మీరు నాకు నేమి చెప్పవలయునా? మానధనులు శౌర్యవంతులు నైనరస

పుత్త్రుల క్షాత్త్రమునకు వన్నె పెట్టునమాత్త్యులవంశసంభూతుఁడ నై మఱియొకలాగున నెట్లుందును? మీ కావంతయు ననుమానము వలదు. దుర్మార్గుఁడు నపుంసకుఁడు పౌరుషహీనుఁ డై యర్ధరాత్త్రిమున నిద్రించుచు నొంటిగ నున్నసమయమున మాపినతండ్రిని జంపెఁగదా యని విచారించితిని. కాని పౌరుషము లేక గాదు. దేవర యాజ్ఞయొసంగుదురయేని యీక్షణము పోయి వానిని వధించి వచ్చెద''నని ప్రత్యుత్తర మిచ్చెను.

ఆపలుకుల నాలించి మహీపాలదేవుఁడు చాల సంతసించి మంత్రికుమారునితో నిట్లనియె. "వత్సా! మీపినతండ్రి యన్యాయముగఁ జంపఁబడినను దాను దేశమునకు చేయవలసినయుపకారమును జేసి తనఋణమును దీర్చుకొన్నాఁడు. ఆనాఁడు రహస్యముగ మనోభావముల గ్రహియించుటలో నేర్పుగలాఁ డని మహాప్రఖ్యాతి గాంచి యనేకవేషముల ధరియించి మహారాజుల సేనానాయకుల మోసము సేయుచు నెవ్వరికిని జిక్కుపడక యున్నజగత్సింగును వానియనుచరుల నేబదిమందిని సంహరించినాఁడు. కావున శివప్రసాదుఁడు వందనీయుఁడు. బ్రతికియుండి రాఁబోవుసంకులసమరమున నేర్పు చూపుటకంటె, యవినీతు లై దేశద్రోహు లై దుర్మార్గులయండఁ జేరి సజ్జనులకు బాధల గలిగించుచు మెలంగునాచారులను బరిమార్చి దేశమునకు చేసినమహోపకారమే వాని పౌరుషమునకు వన్నె పెట్టుచున్నది." అనవుడు, హరిప్రసాదుఁ డాపలుకుల నాలించి "రాజా! జగత్సింగును సంహరించుట రాజ్యమును మహాప్రళయమునుండి తప్పించుటయే. ఆదుర్మార్గుఁడు సజ్జనుల నెందఱినో బాధించుచున్నాఁడు. నపుంసకుఁడు తనపై నెక్కుడు గౌరవముఁ జూపవలయు నని దేశమున గలప్రజలపై లేనిపోనిగాథలఁ గల్పించి చెప్పుచు వారికి మహాపకారముఁ జేయుచున్నాఁడు. రాజ్యాంగవిషయము లన నేమియో యెఱుంగనియమాయకులను రాజద్రోహు లని చెప్పి వారిని కఠినశిక్షలపాలు గావించుచున్నాఁడు. ఆదుర్మార్గునిమాటలపై గౌరవ ముంచి నీచుఁ డైననపుంసకుఁడు యుక్తాయుక్తము లెఱుంగక శాంతమూర్తులను సయితము బాధించుచున్నవాఁడు. వానిమరణము దేశమునకు శ్రేయోదాయకము. ఆదుర్మార్గుని బరిమార్చినశివప్రసాదుఁడు మనకెంతయు వందనీయుఁడు. దేవా! పదునైదుదినములక్రిత మాదుర్మార్గుఁడు ఢుంఢుడక్కవేషమున నాకడకు వచ్చి యేవియో కొన్నిసుద్దులఁ జెప్పి నీతండ్రి చెఱలో నున్నాఁడనియు వానికి మఱియుం గొన్నియాపదలు రా నున్న వనియుఁ బలికెను. ఆపలుకుల నాలించి యంతకు బూర్వమే మాతండ్రిగారిచే వ్రాయఁబడినలేఖను దేవర నాకుఁ బంపి

యుండుటచే వానివచనముల నమ్మలేదు. కాని వాఁడు చనినయనంతర మావచ్చినపురుషుఁడే జగత్సింగనియు నట్లు మారువేషముతో వచ్చెననియుఁ గొందఱుమిత్త్రులు నాకు జెప్పిరి. ఆవిషయము నంతకుఁ బూర్వమే నామిత్త్రులెఱింగించిన...'' నని యేదియో చెప్పఁబోవుచుండ నొకసేవకుఁడు ప్రవేశించి మహీపాలదేవుని జూచి "దేవా! భిల్లనాయకుఁ డైనభైరవుఁడు మీదర్శనార్థమై వచ్చియున్నాఁడు. దేవరయాజ్ఞ నొసంగుదురేని వానిం గొనివచ్చెద'' నని విన్నవించెను. ఆవిన్నప మాలించి మహీపాలుఁడు వానిని దోడ్కొని రమ్మని సేవకున కాజ్ఞాపించెను. అనంతరము సేవకుఁడు భిల్లనాయకుని వెంటఁ గొనివచ్చి మహారాజును జూపి చనెను. భిల్లుఁడును మహీపాలదేవుని జూచి నమస్కరించి వినయవచనముల నిట్లనియె.

"దేవరముదల యయ్యెం గావున వచ్చినాఁడ. దేవరకు నే నేయుపచారములఁ జేయవలయునో తెలిసికొన వేఁడుచున్నాఁడను.''

మహీ—భైరవా! మ రేమియు లేదు. నీ వక్కడ కడుజాగరూకతతో మెలంగుచుంటి వని నమ్ముచున్నాఁడను. మనవా రందఱును సుకముగ నున్నారుగదా?

భైర—చిత్తము. సుకముగనే యున్నారు. నేనును వారిచిత్తానుసారముగఁ బ్రవర్తిల్లుచున్నవాఁడను.

మహీ—ఇప్పుడు ని న్నొకపనికై రావించితిని. అది యేమన వారి నక్కడనుండి నేను మొన్న చెప్పినతావునకుఁ గొంపోవలయును. రేపు సాయంకాలము వనవీరుఁడు విహారమనునెపమున రానై యున్నాఁడని వినవచ్చినది. కావన తప్పక వారిని వెంటఁబెట్టుకొని నీ వీదినముననె పోవలయును. కడుజాగరూకతతో గొంపోవలయును.

భైర—చిత్తము. వారి కేయపాయమును గలుగకుండ గొంపోయెద. కావున దేవర సంకోచింపవలదు. నే నిదె పోయి దేవర యాజ్ఞానుసారము ప్రవర్తిల్లెద.

అని భైరవుఁడు పలికినతోడనె మహీపాలదేవుఁడు మిక్కిలి సంతసించి చనుమని యానతిచ్చి పంపెను. అనంతరము మంత్రికుమారునకు ధైర్యము చెప్పి వానివలన నీడేరవలసినపనుల నియోగించి సెల వొసంగెను. పిమ్మట మహీపాలుఁడు సామంతరాజులచేఁ బంపబడినరాయబారుల రావించి వారి నుచితమర్యాదల నాదరించి తగినసమాధానముల నొసంగి పంపి కొలువు చాలించెను.

చోరులు తమ్ము బాధించుటచే భయంపడి దేవగుప్తుని నలువురుతనయులు నామ
హారణ్యంబునఁ బడి ప్రాణములఁ గాపాడుకొనుటకై దూరముగఁ బాఱిపోయిరి. వసం
తుఁడు తనయజమానుని భాగ్యము పోవుటకు ఖేదపడుచుఁ దన్ను బాధించిన యానీచులఁ
బరిమార్పక విడిచిపుచ్చితిగదా యని తలంచి చింతించుచు దేవగుప్తునితోఁ గూడి యావన
మధ్యమున నానలువురుబాలురను గనుఁగొనుటకై సంచరించుచుండెను. దేవగుప్తుఁడును
వానిభార్యయు వసంతుఁడును మార్గము వెంటఁ బోవుచు నందంద పొదలమాటునఁ బరికిం
చుచుఁ జెట్లనీడల నరయుచు: గొంతదూరము చనఁజన నయ్యెడ నొక్కపొదపంచుపొంత
నానలువురుబాలురు నొదిగియుండి వారిని జూచినతోడన భీతిల్లి రోదనము సేయుచుఁ
బఱుగిడసాగిరి. అంతట నావసంతుఁడు వారిని జూచి నిలుఁడని కేక వేసెను. ఆబా
లురు వసంతునికంఠధ్వని విని యానవాలుపట్టి వారు తమవారగుట నెఱింగి ధైర్యము
దెచ్చుకొని నిలుచుండిరి. దేవగుప్తుఁడును నాబాలుర జూచి సంతాపసంభ్రమము లొక్క
మ్మడి సందడింపఁ జేరఁబిలిచి సందిట గదియించి కురులు సవరించుచు "నాచిన్నియన్న
లారా! మీ కట్టిపాట్లు సంఘటిల్లినవి. దుర్మార్గు లైనయామ్లేచ్ఛులు మీరు బాలురని
యైనఁ గనికరింపక బాధించిరకదా. ఆహా! చిన్నతనమునుండియు సేవకులెల్లరు నల్లా
రుముద్దుగ నెత్తుకొని పెంచిన మీ కిట్టిపాటు రాఁ జెల్లునె. అయ్యో! నేను మందభా
గ్యుఁడను. వత్సలారా! భయపడకుఁడు. మనమందఱమును మఱల ప్రాణములతో నిలి
చి యొకరినొకరు చూచుకొన సంఘటిల్లిన" దని విలపింపసాగెను. వానిభార్యయు
బిడ్డలఁ జూచినతోడనే పరమానందభరితయై భర్త విలపించుచుండ సహింపఁజాలక వాని
దుఃఖము నుపశమింపజేసి తనగారాబుకొమరులఁ జేరదీసి చెక్కిలిముద్దాడి మేనునిమ
రుచు జీవితేశునితో నిట్లనియె. "నాథా! సంపద లశాశ్వతములు. ఆపద లందఱకు నను
భవనీయములు. ధనవంతులకైన నాపదలు గలుగుట సహజము. ప్రాణిలోకము సుఖ
దుఃఖముల ననుభవించి తీరును. కాన మీరు విచారింపఁ దగదు. ఎన్నిబాధలఁ బొం
దినను మఱల ప్రాణములతో మనచిన్నియన్నలఁ గాంచగలిగితిమి. అదియె మహాభాగ్య
ము చేకూరుట. కాన సంతసించుచు వీరిని సంరక్షించుమార్గముల యోజింపుఁడు. మఱల
మనపురముఁ జేరి తొల్లింటిభాగ్యంబుల నీజన్మంబునఁ బొందజాలము. ఈమహారణ్యం
బున వీరిని గాపాడునుపాయంబుల నారయుఁడు. ధైర్యముఁ దెచ్చుకొని కాలమునకుఁ
దగినతీరున మెలంగఁ బ్రయత్నింపుఁడు. విశ్వాసపరుఁ డైనవసంతుఁడు మనల నెడబా

యాలేక సకలకష్టంబులఁ బడుచు మనతో నుండి యీఘోరవిపినంబుల నిడుములఁ బడవలసి వచ్చెఁగదా యని నేను విచారించుచున్నాను. తక్కిన సేవకులతోపాటు వసంతుఁడా సమయమునఁ బారిపోవక నిలిచి తనశక్తినంతయు వినియోగించి పోరాడి మనకష్టసుఖములు తనయవిగ భావించి విశ్వాసపాత్రుఁడై మెలంగుటచే నీతఁడు మనకు వందనీయుఁడు. ఈతనికి మేలు సేయుదినము లెన్నఁడు సంప్రాప్తించునాయని కాలమూర్తిని ప్రార్థించుచు నీకష్టదినములలో ధైర్యము దెచ్చుకొని మెలంగుఁడు.''

అనవుడు దేవగుప్తుఁడు తనప్రియురాలిలోకజ్ఞానపూరితము లైనవచనంబుల నాలించి సంతసించి గారాబుకొమరులు తనవెంటరా వసంతునితోఁ గలిసి ప్రియురాలును దానును నాఁటిరేయి యాయుద్దండాటవిమధ్యంబునం బడి కొంతదూరము పోయిరి. ఆమహారణ్యంబునం బడి వారు పోయిపోయి యొకసరోవరమును డాసి యచ్చట విడిసిరి. అప్పుడు తెల్లవారుజాము సమీపించెను. సుధాకరుఁ డస్తగిరిసమీపమునకుఁ బోవుచుండెను. ఆసమయమునఁ జెట్లనీడ లతిదీర్ఘములై ప్రభాకరునిఁ గొలువ నేగుచున్నవో యన్నటుల దోఁచుచుండెను. సుధాకరబింబము స్వచ్ఛమైన ధాళధళ్యమును బాసి, సమస్తసౌకర్యముల నెడబాసి పడరానిపాట్లుపడి విపదబ్ధిలో మునింగియున్న దేవగుప్తునిప్రియురాలి ముఖమండలిచందమున చెన్ను తరిగి వెలవెలబోవుచుండెను. చల్లనితెమ్మెరలు, తెమ్మెరలతోఁ గూడి యప్పుడె వికసించు పుష్పములనుండి తొలఁగుసుగంధంబులు నానందంబుఁ గొల్పుచుండెను. ఆసరోవరంబున విహరించుక్రౌంచనాదంబు లాసమయమున హెచ్చుపెరిగి యుండెను. పిల్లవాయువులతాకుడున సరోవరంబున జలకణంబులు చెదరి తీరంబుల తాండవమాడ నందు విహరించుపక్షిసంతానంబులు కిలకిలారావంబుల సేయుచు వీనులవిం దొనరింపుచుండెను. వికసించుచున్న తమ్మిమొగ్గలనుండి బయలునెడలు తుమ్మెదలు జుమ్మని రొద సేయుచుండెను. అంతకంతకు చంద్రకిరణములు సన్నమగుచుండ నాకసంబున మినుకుమినుకు మని మెఱయు నుడుపంక్తులు వెల్లెల్లిపాయల చందంబునఁ దోఁచుచుండెను. ఒండొండ దిక్కుల చిమ్మచీఁకటులు పొడసూపఁ దొడంగెను. ఆవనమధ్యంబునం గల మాకందంబులపై విహరించుకోవెలలు మేల్కాంచి విహగసంతతుల తమమధురాలాపంబుల మేలుకొలుప సాగెను. తొలిదిక్కున నరుణకాంతు లుదయించి యంబరలక్ష్మి నలంకరించుచుండెను. క్రమక్రమమున రేరాజు పడమటికొండచాటునకుఁ బోవుచుండఁ బ్రభాకరుఁడు తనకిరణజాలములఁ దూర్పుకొం

డపై నాట్యము సేయించుచుండెను. దిక్కులు తెల్లవారుచుండ నస్తగిరిశిఖరంబున నంటి యున్న సాలెగూడుచందమునఁ జంద్రమండలము తెల్లబాఱియుండెను. ప్రభాకరుఁడు తూర్పుకొండపైఁ బూచిన మంకెనపూవుచందమున నెఱ్ఱనై దోఁచుచుండె నాసరోవరతీరంబున విడిసిన దేవగుప్తుఁడు తనకుటుంబముతోఁ బ్రాతఃకాలకృత్యముల నిర్వర్తించుకొనియెను. ఆసరోవరంబున కొకప్రక్క నొకకొండ యుండెను. తక్కినవైపుల పెద్ద గట్టు కలదు. ఆగట్టుపై ననేకభూజము లుండెను. ఆభూజములనడుమ నల్లిబిల్లిగ నల్లుకొన్న లతాకుడుంగము లనేకములు కలవు. ఆసమయమున నానికుంజంబులఁ బుష్పించినపుష్పంబులనుండి వీతెంచు సుగంధమారుతము తీరంబున విడిసిన యాకుటుంబము నానందవార్ధి నోలలాడించుచుండెను. ఆకాంతారసీమలో నాటియుదయమున వీతెంచు సుగంధమారుతములు, కనులపండువు సేయుపూగుత్తులు, వీనులవిందొనరించు శకుంతనాదంబులు, నాసరోవరంబునఁ బ్రకాశించు కెందమ్మిపూవులు, తీరంబునఁ బ్రజ్వరిలు లతావితానములు, మరియు నావసంతుఁడు సేయునుపచారంబులు దేవగుప్తుని విచారముల మఱపింపదొడంగెను. వసంతుఁ డానాడు తీరంబున నొకకుటీరంబు నిర్మించి యందు తన యజమానుల నివసింపఁజేసి యామహారణ్యమునకుఁ బోయి కొన్నిఫలంబుల వారికి నాహారంబుగఁ దెచ్చి యొసంగెను. వా రాఫలంబుల నాహరించి నాఁడు సుఖంబుగ నుండిరి.

అట్లు కొన్నిదినములు కడచినపిమ్మట దేవగుప్తుఁడును వానిభార్యయుఁ దమదురవస్థనుగూర్చి విలపింపసాగిరి. విలపించుచున్న తనయజమానులఁ జూచి వసంతుఁడు వినయవచనముల “దేవా! దేవి! మీరు విచారింపవలదు. కష్టములు శాశ్వతములుగా నుండవు. మనయిడుము లచిరకాలముననె వారింపబడగలవు. మన మీసరోవరతీరంబుననె కొంతకాలము వసియించి యనంతరము కాంచనపురము చేరవచ్చును. అంతదనుక మీరు భయపడక యిచ్చటనె యుండవలయు. నేను బ్రతికియుండఁగ మీకు విచార మేల?” యని వారిని బుజ్జగించెను. అనంతరము దేవగుప్తుఁడు సేవకునిఁ జూచి “వసంతా! మావలన నీవుగూడ యిడుములఁ బడ నేల? నీవు చూపినవిశ్వాసమునకుఁ దగినబహుమానము నొసంగుటకు నేను ధనహీనుఁడ నైతిని. కావున నీవు మనపురంబునకుఁ బోయి సుఖంబుగ నుండుము. ఈబాలుర వెంటఁబెట్టుకొని నేను నాప్రియురాలితో నీవనమున నివసించెద” నని పలికెను. ఆపలుకుల నాలించి వసంతుఁడు నాశరీరంబున ప్రాణ మున్నంతకాలమును నమ్మినవారిని విడిచి వర్తింపను. కష్టములైనను

సుఖములయినను నమ్మినవారితో సమముగ ననుభవింపువాఁడను. కావున మీరు నాకు లేనిపోనిదురూహల నుపదేశింపవలదు. మీరు సౌఖ్యపడుటయే నేను సుఖపడుచుండుట. కావున మీకు సౌఖ్యముగలుగుమార్గముల నరయుచు మనపురము జేరునుపాయముల వెదకుచు మీయంద నుండెద. ఈకాంతారసీమ సంచరించుచు మధురఫలంబుల నాహారంబుగఁ గొని యిచ్చుచు మీపాదసేవఁ జేయుచుండుటయె నాకు సకలభాగ్యములును గలుగుట'' యని పలికెను. ఆపలుకుల నాలించి దేవగుప్తుఁ డిట్లు తలంచుకొనియెను.

“అహహా! వసంతుఁ డిట్టివిశ్వాసపరుఁ డని మున్నెన్నఁడు నెఱుంగఁజాలనైతి. సామాన్యునివలె మెలంగుచు నింతదనుక పొద్దులు పుచ్చినవసంతుఁ డిట్టివిశ్వాసపరుఁ డని మున్నెఱింగియుండినచో నుచితరీతి వీనిని బహూకరించియుందును. ఇంతదనుక మహావిశ్వాసముఁ జూపుచు మెలంగిననాసేవకులందఱుఁ బలాయితులై పోవుచుండ నింటనున్నంతకాలమును బిలిచినయప్పుడు పలికి చెప్పినపనులమాత్రమే సేయుచుఁ బ్రవర్తించినయీవసంతుఁ డింతవిశ్వాసపరుఁ డని మున్నె నే నెఱుంగఁజాలనైతిని. నేఁడు తనయింటికిఁ బోవలసినదనియు నాలుబిడ్డల సంరక్షించుకొనుటయె పరమధర్మమనియు నెంతచెప్పినను వినక యీవనవాసక్లేశము ననుభవింప నుద్యుక్తుఁడై యున్నవాఁడు.''

అని తనలోఁ దాను వితర్కించుకొని దేవగుప్తుఁడు, తనసేవకుఁడగు వసంతునిపై నధికానురాగము గలవాఁడై యుండెను. వసంతుఁడు ననుదినంబు నుపచారంబుల సేయుచు యజమానునికుటుంబమును స్వగృహమునఁ జేర్చు నుపాయంబుల వెదకుచుండెను. ఇట్లు కొంతకాలము జరిగెను. అంతట కొన్నినాళ్ళకు వసంతుఁడు తాము విడిసిన సరోవరంబున కనతిదూరంబున కొండచరియయందు నివసించినభిల్లులతో సహవాసముఁ జేసెను. ఆభిల్లులకడ కనుదినమును బోయి వారికి వినోదకథలఁ జెప్పి వసంతుఁడు వారిపొగడ్తలకు బాత్రుఁడైయుండెను. భిల్లులును వసంతునిపైఁ బ్రేమగలిగి యాతఁడు చెప్పువినోదకథలను నాలించుచు వానిమైత్రి సర్వవిధముల నాహ్లాదకర మని తలంచి వానికి పలయుపదార్థముల నొసంగి పంపుచుండిరి. వసంతుఁడు భిల్లులమైత్రి సంపాదించిననాఁటఁగోలె యాహారపదార్థములఁ గొనివచ్చి దేవగుప్తుని కొసంగుచుండెను. దేవగుప్తుఁడును వసంతుఁ డనుదినంబును దెచ్చియిచ్చు కాయధాన్యములఁ గొని కడుపాఱఁ దిని సంతసించుచుండెను. ఇట్లు కొన్నిదినములు చనినయనంతర మొక్కనాడు వసంతుఁడు భిల్లులపల్లెకు బోయి వారితో ముచ్చటించుచుఁ దనయజమానుని దురవస్థను వెల్ల

డించెను. భిల్లులును జాలిగదుర వసంతుఁడు నివేదించువచనంబుల నాలించి దేవగుప్తుని దురవస్థకుఁ జింతించి మీకేమియు భయమ్ము లేదనియు మేము మీకు బాసటలై నిలిచి యేయుపాయమును గలుగకుండఁ జూచుచుండెద మనియు మీకాంచనపురమునకుఁ బోయెద రేని మీవెంటవచ్చి సురక్షితముగఁ గొనిపోయి మీనివాసంబులఁజేర్చెద మనియుఁ జెప్పి వసంతుని బుజ్జగించిరి. ఆనాఁడు వసంతుఁడు తిరిగివచ్చి తనయజమానునిఁ జూచి, "దేవా! ఇంతకాలమునుండియు నేను మీకు చెప్పక కప్పిపుచ్చిన దొకవిషయము కలదు. ఈసరోవరంబునకు సమీపమున నొకకొండచరియయందు భిల్లులు నివసించెడు నొకపల్లియ కలదు. నే ననుదినమును వారికడకుఁ బోయి వినోదకథలఁ జెప్పి వారి నానందింపఁజేసి మనకు వలయుపదార్థంబులఁ గొనివచ్చుచుంటిని. అప్పుడప్పుడు మనదురవస్థఁ గూర్చి వారితోఁ జెప్పుచుండ వారు దయగలవారై నాకు ధైర్యముఁ జెప్పుచు వచ్చిరి. నేఁడు నామనోగతము లైనవిచారముల నెల్ల వారితోఁ జెప్ప విని వారు కరుణాంతరంగు లై మన వెంటవచ్చి మనయింట నేయపాయమును గలుగకుండఁ జేర్చుటకు వా రియ్యకొనిరి. దేవా! యింతకాలమునుండియు మీకు చెప్పక కప్పిపుచ్చిన విషయ మియ్యదియే." యని పలికెను. ఆపలుకుల నాలించి దేవగుప్తుఁడు సేవకునిఁ జూచి "వసంతా! మనపురముఁ జేరుట యన నెంతయో సంతోష మొదవించినది. పుట్టినయూ రన నట్లుండును. కొండచరియలయందు సంచరించు భిల్లులు సయితము మహాభాగ్యంబుల నొసంగెదము కావున మీపల్లియల నెడబాసి మాపట్టణంబునకు రం డని వారిని ప్రార్థించినను వారు తమ నివాసంబుల నెడబాయ నొల్లరు. మఱియును జుట్టుపట్లు గల పట్టణంబులనుండియుఁ బల్లియలనుండియుఁ దమనివాసంబుల లేనిపదార్థంబుల సేకరించి గొంపోయి తమ కాపురములు స్వర్గతుల్యములుగ నుండు నట్లు చేసికొందురు. పుట్టినదేశమ్ముపై నట్టి విశ్వాస మెల్లవారికి నుండును. ఆవిశ్వాసము పెంపుననె మనము పెరవారి నసహ్యించుకొనుచుందుము. ఈదేశాభిమానమే యెల్లరకును నావహించి న్యాయాన్యాయములఁ బరిగణింపనీయక యొక్కొకప్పుడు శక్తికి మించినపనులఁగూడ సేయించుచుండును. ఈదేశాభిమానమే పరదేశవాసులభాగ్యంబులఁ జూచి సంతసింపక తా నాహించినజనులచే నెన్నరానికార్యంబులఁ జేయించుచుండును. దేశాభిమానమే పెఱదేశవాసులకడ జేరి వారియైశ్వర్యంబుల గొనిపోవుచుండును. ఈదేశాభిమానము లేనినరుఁడు లోకములో నుండఁడు. అట్టి దేశాభిమానమే నాయందు నుదయించి సకలభాగ్యంబులు

గలిగి యీసరోవరతీరంబున సుఖియించుచున్నను మనపట్టణంబునకుఁ బోవలయు నని నన్ను ద్వాఱపెట్టుచున్నది. కాని యీ మేన నట్లుచేరుట తటస్థించునె? ఈభిల్లులసాయ ముండినను నంతదూరము పోవు టెట్లు? ఇదియంతయు నిరర్థకమే. అయినను వారిని నాకడ కొక్కమారు దోడ్కొని రమ్మని పలికెను. వసంతుఁడును యజమానునిపలుకుల విని యట్లు చేయుదు నని వాక్రుచ్చి నాఁటిరేయి హాయిగ నిదురించెను.

ఆమఱునాఁడు తెల్లవారుజామున లేచి వసంతుఁడు పయనమై భిల్లులకడకుఁ బోయి యాబోయనాయకుల వెంటబెట్టుకొని దేవగుప్తునికడకు వచ్చెను. భిల్లనాయకులఁ దోడ్కొని వసంతుఁ డాసరోవరమును డాయునప్పటికి తూర్పున జుక్క వొడిచెను. దిక్కులు తెల్లవారెను. మందవాయువు లందందు సంచరింపఁ దొడంగెను. శారికలు తమకులాయంబుల గిలకిలారావంబులు సేయుచుండెను. వనమధ్యంబున నాఁటిరేయి యంతయు సంచరించిన ఘాతుకమృగంబులు పొదరిండ్లకుఁ బోవుచుండెను. అడవిపందులు వెదురుపొదలలోఁ దూఱుచుండెను. తూర్పుకొండచాటున దాగియున్న ప్రభాకరుఁ డంబరలక్ష్మిని పలుతెఱంగుల నలంకరించుచుండెను. తొలిదిక్కు కెంబట్టుజముకాణమో యన విరాజిల్లుచుండెను. ప్రభాకరుఁడు మెల్లమెల్లనఁ దూర్పుకొండపై నధిష్ఠింప నావనమునందలి మహావృక్షముల విరాజిల్లుచిగురుజొంపము లెఱ్ఱనికాంతుల నీనుచుండెను. ఆసరోవరంబును భిల్లనాయకులతో వసంతుఁడు డాసి, తీరంబునఁ బుష్పించి ప్రకాశించుపొదరిండ్లసొంపు నీక్షించి, యందలిజలంబులు మందమలయానిలంబులతాకుడునఁ జెదరి తాండవమాడుట పరీక్షించి, యప్పుడె వికసించుకెందమ్మిమొగ్గలనుండి తొలఁగు సుగంధంబు నాఘ్రాణించి, పుష్పపరాగంబుతోఁ గూడినమలయానిలయంబులు నెమ్మేనుసోఁక సుఖించి, రేయియంతయు సుఖనిద్రఁ జెందినదేవగుప్తునకు మిత్రసందర్శనంబునఁ బురప్రవేశంబు కలుగుఁగదా యని సంతసించి, భిల్లనాయకులు తనవెంట వచ్చి యజమానునిదురవస్థఁ దొలఁగింపఁ గృతనిశ్చయు లగుట కానందించి, మెల్లమెల్లన వారితోఁ గూడ యజమానుఁ డున్నపర్ణశాలను సమీపించెను. సమీపించి కెలంకుల నొప్పారు వితర్దిపై నాసీనుండై బాలురముద్దాడుచున్న యజమానుని బోయలకు జూపెను. అయ్యెడ భిల్లనాయకుల నిరువురను, నాసరోవరతీరంబున నొక పెనుమఱ్ఱినీడను నిర్మింపబడిన యాపర్ణశాలను, పర్ణశాలాముఖంబునఁ బ్రకాశించు వితర్దిపై బాలుర ముద్దాడుచున్న దేవగుప్తునికి వివిధోపచారంబుల సేయుచు నెల్లవేళల నెడబాయక వర్తించు వానిభార్యను, భార్యయుఁ బిడ్డలుఁ దన్ను

బరివేష్టించి యుండుటయు తనకు సకలభాగ్యంబులు కలిగియుండుట యని తలంచు దేవగుప్తుని సేవించు వసంతుని విశ్వాసమును, విశ్వాసపరుఁడైన వసంతుఁడు తమ్ము కోరినకోరికె నెఱవేర్పఁగలఁడు ననుభిల్లులపట్టువలయుఁ, బట్టుదలతోఁ బనిసేయువారు తప్పక జయముగాంతు రని చాటుచున్నవో యన్నటుల నావనమధ్యమునఁ గొమ్మ్రాఁకుగున్నలపై నెక్కి నిక్కి కూయు గండుఁగోయిలలఝుంకారంబులును, జూచి, సంతసించుచున్నాఁడో యన్నటుల యరుణరాగ మంతరింప స్వచ్ఛమైనధవళధాళధళ్యమును వెదజల్లుచు గ్రహరాజు తూర్పుకొండపైఁ బ్రకాశించుచుండెను. ఆసమయమునఁ దన్ను సమీపించుచున్న భిల్లుల సంభావింప నెంచి దేవగుప్తుఁడు లేచి యెదురుగఁ జనెను. తమ్ము గౌరవించుటకై వచ్చుచున్న దేవగుప్తునిఁ జూచి భిల్లనాయకులు నమస్కరించిరి. నమస్కరించినతోడనె వసంతుఁడు తనయజమానునిఁ జూచి "దేవా! వీరె భిల్లనాయకులు. అతని పేరు నందుఁడు. ఈతని పేరు పులిందుఁడు. వీరిరువురు నాపల్లెను బరిపాలించు నాయకులు. వీరియాజ్ఞల శిరసావహించి మాలంగుభిల్లు లాపల్లెలో నైదువందలు కలరు. ఈమహానుభావులదయవలన నింతకాలమునుండియు మీకు నేను సౌఖ్యముఁ గలిగించుచుంటి" నని పలుకుచు మెల్లమెల్లన నావటవృక్షమును సమీపించిరి. సమీపించినతోడనే దేవగుప్తుఁడు తనకుటీరమును జేరి భిల్లనాయకుల నిరువుర నొకవేదికపై గూర్చుండఁబెట్టి తాను వారిప్రక్కనగూర్చుండి ప్రియురాలినిఁబిలిచి వారికిఁ గొన్నిఫలంబుల నాహారంబుగ నిమ్మని యాజ్ఞాపించెను. దేవగుప్తుని ప్రియురాలును భర్తవచనముల వినినతోడనే కొన్నిఫలంబులఁ దెచ్చి వారియెదుట నునిచెను. నందపులిందులిరువురు నాఫలంబుల నాహరించి దేవగుప్తునిఁ జూచి యిట్లనిరి. "అయ్యా! మీరు వివాహమునకుఁ బోవ పయనమై యీవనవీథి నేతెంచుటయు, మిమ్ము చోరులు బాధించి మీభాగ్యంబులఁ గొనిపోవుటయు నీమహారణ్యంబున మీరుపడరానిపాట్లు పడుచుండ సహింపఁజాలక వసంతుఁడు మి మ్మెట్లైనఁ గాంచనపురంబునకుఁ గొంపోవ ప్రయత్నించుచుండుటయు వినిననాటగోలె మేము మిక్కిలి విచారించుచుంటిమి. మీరు భయపడ నక్కఱలేదు. మేము మీకు బాసటయై నిలిచి మీపురంబున సురక్షితముగఁ జేర్పఁగలము. రేపటిదినమునఁ గొన్నియరదంబుల నాయత్తపరచి మిమ్ముఁ గాంచనపురంబునకుఁ గొంపోవుదుము."

అనవుడు దేవగుప్తుఁడు భిల్లనాయకుల వచనంబుల విని సంతసించి వికసితవదనారవిందుఁడై వారితో నిట్లనియె. "అయ్యా! మీరు మహానుభావులు. మీమేలు నే నెన్న

టికి మఱవజాలను. కావున నన్ను గాంచనపురంబు జేర్చి పుణ్యము గట్టుకొనుఁడు. మీరును నావెంటవచ్చి నాయింట గొన్నిదినంబు లుండి నే నిచ్చు నాతిథ్యమును గొని సంతసింపవలయును. అని దేవగుప్తుఁడు పలుక నాభిల్లులు వానివెంటఁ బోవుటకు సమ్మతించిరి. భిల్లనాయకు లిరువురును గొంతసేపు ముచ్చటించి యనంతరము దేవగుప్తునివద్ద సెలవు గైకొని తమపల్లియకుఁ బోయిరి. వారు చనినయనంతరము దేవగుప్తుఁడు నాఁడు క్షణమొకయేఁడుగ భావించి కాంచనపురమును జేరునుత్సాహముతో నిద్రాహారముల మఱచి యెట్టెటో పొద్దుపుచ్చెను.

మఱునాఁడు దేవగుప్తుఁడు తెల్లవారుజామున మేల్కాంచి యావశ్యకకృత్యములఁ దీర్చికొని భిల్లులరాక కెదురుచూచుచుండెను. అంతట కొంతవడికి నందపుళిందు లిరువురును గతిపయపరివారమును గొన్నియరదంబులును దమవెంట రా దేవగుప్తునిసాన్నిధ్యమునకు నేతెంచిరి. దేవగుప్తుఁడును వానిభార్యయు బిడ్డలు నందపుళిందులు నరదంబులపై నాసీనులలై యుండ వసంతుఁడు భిల్లనాయకులతో వచ్చినపరివారము వారిని వెంబడింప నందఱును బయనమై కాంచనపురంబునకు తరలిరి. ఇట్లు కొన్నిదినములు ప్రయాణముజేసి దేవగుప్తుఁడు నందపుళిందులతోఁ గూడ దనపురమును జేరెను. దేవగుప్తునిరాక నెఱింగి కాంచనపుర మేలు రాజచంద్రుఁడు సుధాకరుఁడు కొంతదూరము పోయి తోడితెచ్చి కుశల ప్రశ్నంబు గావించి జరిగినచరిత్ర మంతయు విని దుఃఖించి దేవగుప్తునిగృహంబునఁ బ్రవేశ పెట్టి తనయంతిపురికిం బోయెను. దేవగుప్తుఁడును దనతొల్లింటి భాగ్యంబుతోఁ దుల తూఁగుచు వసంతునివిశ్వాసమునకు మెచ్చి వానికి గొంతధన మిచ్చి బహూకరించెను. వసంతుఁడును దేవగుప్తుఁ డొసంగిన ధనమును గ్రహించి తనయింటికిఁబోయి భార్యయు బిడ్డలు దన్ను జూచి సంతసింప దేవగుప్తునిపైవిశ్వాసముగలవాఁడై సుకముగఁ గాపురము సేయుచుండెను. నందపుళిందులును వారియనుచరులును దేవగుప్తుని భాగ్యంబునకు సంతసించిరి. నాఁడు మధ్యాహ్నము సుధాకరుఁడు దేవగుప్తుని వసంతుని నందపుళిందులను రావించి యుచితసన్మానముల నాచరించి వసంతునకుఁ గొన్నిబహుమానముల నొసంగి సంభావించి పంపెను. నందపుళిందు లిరువురును సుధాకరునిఁ దమపురంబునకు రావలయునని విన్నవించి యాతఁడుసమ్మతింపఁ దేవగుప్తునియింటఁ గొన్నిదినంబు లుండి యనంతర మాతనిచే సంభావింపఁబడి తమ పల్లియకుఁ బోయిరి. కాంచనపురము చేరి వసంతుఁడు మహదైశ్వర్యంబులను బొంది హాయిగ సుఖించుచున్నవాఁడు.''

అని మునిచంద్రుఁ డాబాలురకు చెప్ప నాసలువురుబాలురును విని సంతసించి "దేవా! విశ్వాసముగలయీవసంతునిచరిత్రమును విని సంతుష్టాంతరంగుల మైతిమి. మఱికొన్నియితిహాసంబులఁ జెప్పి మాకు వీనులవిం దొనరింపవలయు.'' నని పలికిరి.

వలసినవస్తుసంచయం బెల్ల నాయిష్టానుసారముగ ననుభవించి యథేచ్ఛగ వ్యయపఱచి రావణికంబుఁ జేయక యెురుఁ డిచ్చునందాక తాళియుండుదైన్యంబు నా కేల? నీమంచి తనఁపునటనలచే మొగమోటంబున నూరకుంటిని గాని నీవృథాలాపంబులు నా కేమిటికి? తగవరి వైనయెడ నావాక్యంబు లాలకింపుము. మన మిరువురము కశ్యపబ్రహ్మసంతానం బగుటచే నెంతకాలంబునుండి నీ వీనాకమును పాలించుచుంటివో యింతటినుండి నే నంతకాలముదనుక నేలుట పాడి. మనము కాశ్యపుల మగుటచే దేవదానవులకు జ్ఞాతిత్వంబు సహజంబు. నీ విదియంతయు నెఱింగినవాఁడవు గావున నీక్షణంబ రాజ్యంబు మావశంబు గావించి యిటనుండి కదలి యెచ్చటికేనియు నరుగుము. అట్లు సేయవేని ని న్నిప్పుడ పట్టి మట్టువెట్టెద. మీ రందఱును నాచేతిలోనివారల. నన్నుజయింప మీకు బలంబు చాలదు.'' అని వచించుపుణ్యజనునితోడ "సంహరించుట యన నేపాటిది? నీవును మేమును పరస్పరమైత్రిం గలసి మెలసి యుండుతెఱంగు యోజింపవలయునే కాని యిట్టిపలుకులఁ బలుకుట యుచితంబు గాదు. దానవేంద్రా! నీవు వచియించినట్లు మన మిరుతెగలవారము కశ్యపుసంతతి యగుటంజేసి మనవివాదంబుల నెల్ల దీర్పఁదగినవాఁ డాతండ కావున నామునీంద్రునికడ కరిగి విన్నవింతము. ఆతండు నాకాధిపత్యమును నీకొసంగు మని యానతిచ్చినయెడ నొసంగెద నంతియె కాని కారణంబు లేని వైరంబుఁ గల్పించుకొని సంగరంబునకు డీకొనుటవలనఁ బ్రయోజనం బేమి? నాపలుకుల యందలినిక్కువం బారసి శాంతము వహించి మీవాక్యప్రకారంబున నే యాతనికడ కేగి మనవివాదంబును దీర్చుకొనుట యుచితంబు గాని యూరకుండుట మేలు గాదు. తియ్యనినోటం జేదు మెసంగుట నీయట్టిగట్టిదొరకుఁ దగినపని కాదు.'' అని [illegible]నేకప్రకారంబుల నాతని మెప్పించి యొప్పించి సంతసించి బృహస్పతిముఖ్యులం గలసి యాపలుగురక్కసివెంటఁ గశ్యపుఁ డుండు నెడకుం జనిన నాపరమతపోధనుండు యజ్ఞదీక్షాపరతంత్రుఁ డై యుండుటంజేసి తనయాజనావసానంబున న్వారి తీర్చుటకు నియమించి దానవేంద్రుని సరససంభాషణంబులఁ బ్రీతుం జేసి నీవిప్పుడు వజ్రపురంబున కరుగు మని యుద్యోగించిన సురవిరోధియు మాయదృష్టవశంబున నాపలుకుల కియ్యకొని యటనుండి కదలి విజయాసంబునకుం జనియె.

మే మప్పు డమ్మహానుభావునికృపచేఁ బులినోటికంట విడి-ధనం...

తనుసుబారికిం దప్పితి మని తలంచ దడవుకొంచు మెల్లమెల్లన నాకంబున కేగితిమి. దానవుల దేమతిపాటున నెప్పు డహంకారంబున వచ్చిపడునో యనుభయంబున నాకరాజ్యసుఖంబు విడనాడుకొంటిని. తలబంటికి నర్థము వోసి నాకరాజ్య మొసంగినను వొక్క-యుడు గైన నటం బెట్టవెఱతు. కాన నెక్కడికిం బోక నిన్నే కొలుచుచు నీప్రాపున నెయుండెద" నసిన నావాక్యంబులు కృష్ణుం డాలకించి "పాకశాసనా! ప్రాపున నుండెద నని యెంతమాటాడితివి? ధర్మంబు దప్పుట న్యాయంబు గాదు. దైవయోగంబు చాలనప్పుడు బండ్లోడలును నోడలు బండ్లును గావచ్చును. రాజ్యాభిలాషచే సమయాంతంబుల నొండొరులు కలసికొనుట దాయాదులకుం గొత్త గాదు. తొల్లి యెందఱు రక్క-సులు మదోన్మత్తతచేం గ్రొవ్వి త్రిళ్ళి కుడకుం జెడి యడఁగంటలేదు! కావున వీఁడును తనకు వినాశకాలము ప్రాప్తించుడు నీవిధంబున నిన్ను బాములం బెట్టినాఁడు. సత్పురుష చిత్తము నొచ్చిన యూరక వోవునే? వ్యసనపడకుము. వసుదేవుం డిప్పుడొక యాగంబు సాగింప నుద్యుక్తమానసుం డై యున్నవాఁడు. ఆయధ్వరంబు సమాప్తంబు నొందినయనంతరంబు నాపరప్రసాది యగుదుష్టరాక్షసుం బరిమార్చుటకుం బ్రయత్నము కావింతము. వాఁడును సాధారణముగ మనయోజనలకుం జిక్కునట్లు తోఁపదు. అది కాక వానిపురంబులోనికి వానియనుజ్ఞ లేనిదియె యితరులు చొర నశక్యం బగుటయుం గూడం గలదని వచియింపరి. కావున నీవును వానిపురంబుం జొర నుపాయాన్వేషణంబుం జేయుచు [illegible]కుం దగినపూరుషు నెందేని విచారింపుము"

అని యింద్రుని వీడ్కొలిపి వాసుదేవుం డానుదేవయాగంబు నిరాతంకంబుగ నిర్వర్తింప నుద్యుక్తమానసుం డై యుండ నావసరంబున సమస్తదేశాధీశులును దమతమ రాజ్యంబులయందుం గలసమస్తవస్తుసముదాయంబును మణిమయభూషణంబులును చీనాంబరంబులును దమతమపరిచారకులచేతం దెచ్చుకొని రా, నాదినుసుల వేలు వేలుగ నందికొని భద్రపఱుపం దగినవారల నియమించి వచ్చినరాజలోకంబునకు విడుదుల నొసంగి తదనంతరంబు మునిగణపరికాశితంబును భూసురవేదఘోషసంయుతంబును సకలబాంధవభరితంబును నై యొప్పుచున్న మఖశాలాంగణంబునకు రాజులం దోడ్కొని చని యుచితాసనాసీనులం జేసె. వసుదేవుండును విప్రమంత్రోచితంబుగా హవ్యకవ్యంబుల వేల్చి విప్రాశీఃపురస్సరంబుగ యాగంబు సమాప్తినొందినయనంతరంబున వివిధదేశాధీశులను బంధుమి

ఋత్విలను సమూల్యవస్తుసంభావనలచేతం బ్రీతులంజేసి సంతోషసాగరంబున మునింగియుండె. అనంతర మాకృష్ణుం గాంచి సమస్తజనంబును నందు ముఖ్యంబుగ మునిగణంబును "నాది పూరుషుండ వగునో యచ్యుతా! పరిత్యక్తాకారంబును బూని సంరక్షింప నుద్యోగించిన నీజనకయాగప్రాముఖ్యంబును మే మేమని వర్ణింపఁగలము? నిన్ను పుత్రునిగఁ బడసి ప్రఖ్యాతి గాంచినయీవసుదేవుం డెంతయు నకృష్టపంతు"డని యనేకవిధంబులఁ గొని యాడుచుండ నచ్చటికి భద్రుం డనునటుం డేతెంచి యత్యంతాశ్చర్యనర్తనప్రవర్తనంబుల సభాసదుల నానందసముద్రంబునవోలలాడించి మునులచే వరంబులను ప్రభులచే నాశీర్వాదంబులను దదితరులచే నంబరాభరణంబులను బారితోషికంబుగఁ గైకొని వారి ననేకవిధంబుల వేఱువేఱుగఁ బొగడుచుండునవసరంబున ధూర్తులగుపటుశిఖామణులు కొందఱు వెడనవ్వు నవ్వుచు నొకరి నొకరు ప్రోత్సహించుకొనుచుఁ బమపలాశదండంబులం గట్టంబడియున్న మాఱుగోఁచుల సర్పించి "భద్రికా! మే మీదినంబున నుదారుల మగుట నీచేఁ బొగడించుకొనుటకై గాని వేఱొండు గాదు" దని పలికిన నాతండును చిఱునగవు మొగంబునం గదుర వాని నెల్ల చుట్టిపట్టి గంభీరస్వరంబున నోహో హో! యని పెక్కుమాఱు లెగుర వైచి పట్టుకొని "వేసవ్రిసక్తిని వెపజల్లును పరిశుద్ధికి స్థానం బై బ్రహ్మవర్చసము గలిగి ధూర్తదుర్నయంబులకుఁ బ్రఖ్యాతి గాంచి యాకారంబున సంగుళప్రమాణుల రయ్యు బహ్మాసిగ ముట్టనెంచుచు వామనస్వాంబు నపనయించెదు బ్రహ్మచారులార! మీ కారుణ్య మునియెడ్డుకలిమికారణంబునఁ గాదె మాయట్టివారలకు సమస్తము సమకూరుట" యని నర్మగర్భముగ నాడునటుని గాంచి దుండగంబున నావటువులు "ఓరీ! నటోత్తమా! నీవు పలుమనబుపు లెల్ల పొగడికలుగ నెంచుకొనునంతటి వ్యాకులము గాము. మాగోచులు గ్రహింపఁదగవు. మావి మాకొసంగుము. లేకున్న నిన్నీప్రదేశమునుండి కదలిపోనియ్య" మని యాపోటుం గదలిపోక యిటునటు నట్టడుగుల్లఁ జూచి యానటునకాఁ డపరిమితాగ్రహంబున వారల నదలించుచుఁ దన మేళ గాండ్ర నవలోకించి "మన నాట్యాలంకారంబుల వేమఱు పోటున నేదేనియు నెత్తుకొనిపోవ మొత్తంబుగ నీ బిత్తరు లిందు సంచరించుచున్నవారు. మీ రీచోరులకొం బెత్తనంబు జాగరూక

తతోఁ గనిపెట్టుచుండుఁ" డనుటయు బాలకు లాపల్కు లాలించి యొగసిపడుచు గడు సువనంబున నాతని నాక్షేపించుచుఁ "దలపరువు నోరు చెప్పుననునట్లు మీవచనంబుల కను కూలంబుగ మీకు ముప్పిచ్చిలించుటయె ముఖ్యజీవనంబైనటులు దోచుచున్నది. ఆటవాం డ్రని నమ్మి యనుమతించినయెడ నెట్టిపురంబైన ననాయాసంబుగఁ బ్రవేశించి పగళ్ళ నర్తనప్రావీణ్యంబున బ్రమయంజేసి రాజమందిరరహస్యంబు లైనను నెఱింగి జాగరూక తతో ముప్పిచ్చిలించి బ్రదుకుట మీయాచారంబు గావున దానిని మా కారోపించితిరి. కాన నిందు సంశయం బణుమాత్రంబును నుండ" దని పలుకువచనంబుల నాలించి వన జాక్షుం డింద్రకార్యమువలంపు మనమునకుఁ బారి "మన మింతదనుక వజ్రపురంబుఁ జొర నుపాయాన్వేషణం బారయుచుంటిమి. విప్రవ్యాజనార్థన యనువట్లీమార్గం బాపు రంబుఁ జొచ్చుటకు యోగ్యం" బని గ్రహించి యాబ్రహ్మచారులవచనప్రకారంబునఁ జొచ్చుటయు వజ్రనాభుని సంహరించుటయు ననాయాసం బని యోజించి యీకార్య సాఫల్యంబున కరుగ సామర్థ్యంబు గలవాఁ డెవ్వం డని యూహించుచుండ నట దివస్ప తియు నాయమరద్వేషియవసానంబునకై యన్వేషించుచు సురనదీతరంగంబుల జలవిహా రపరవశాంతరంగంబుఁ లగుజకాంగంబుల రావించి సరసవచనంబులఁ జేరం బిలిచి "ఖగ వరులారా! దేవకార్యనిర్వాహంబునకై మీ రొనరింపంగలప్రయోజనం బొండు కలదు. ఆప్ర యోజనము మీరుదక్క నితరు లొనరింప సమర్థులు గారు. గాన నాప్రకారము వివరించెద నాలకింపుఁడు. మము వజ్రనాభుం డనియెడు రక్కసుఁడు మిక్కిలి యక్కటికంబు లేక యొనర్చెడు పెక్కుబాధలఁ జిక్కఁగ నెఱుంగుదురు కదా! వాని నెల్ల వేఱుగ వచియింప నేల? మాకు నిప్పు డాముక్కిడిరక్కసుఁ జిక్కఁడప మనంబునం గోరిక లీరికలెత్తి ప్రియ త్నంబుఁ జేయుచున్నది. ఈరహస్యంబు వెలువడినయెడఁ బ్రమాదంబు వాటిల్లును గాన నీ యేకాంతం బన్యు లెఱుంగరాదు. మీ మనంబున నె యునుచునది. మాకంటె ముందతఁ డేమికార్యంబు జేయనున్నవాఁడో తెలియఁజాలము. సకలలోకంబులకును బ్రీతికరంబు లగు మీవిహారంబులు సురారాతికి మోదంబు గలుగంజేయుటచే మీకు నాపురంబు జొర శక్యం బయ్యెం గాని లేనియెడ మారుతంబునకైన నాతనియాజ్ఞ లేనిదె చొర నసాధ్యంబు. అనయుం బాపురంబునం బుట్టువిశేషంబుల మీబుద్ధివిశేషంబునం దెలిసి యతిరహస్యంబుగ నావేసుమాకు నవపలయు. ఈకార్యంబు మీరుదక్క నన్యులకు సాధ్యంబు కాదు."

# క్రొవ్వత్తులు

ఇందు బయలువెడలిన పెరోఫిన్‌తో ప్రత్యేకము వత్తులను తయారుచేయుటకై రంగూన్ పట్టణమున నొకగొప్పయంత్రశాల స్థాపింపబడియున్నది. ఈయంత్రశాలలో దినమునకు పదివేలజనమునకు ఎక్కువగా పనిచేయుచున్నారు. ఇంతమందిజనము ఆవిరి యంత్రసాహాయ్యముతో పరిపూర్ణాభివృద్ధులతో కూడుకొనియున్న వివిధయంత్రములతో బనిచేయుచున్నప్పుడు ఎంతవిరివిగా పని జరుగగలదో మీరలే యూహింపవచ్చును. రంగూను రైలుస్టేషనుకు బోయి యూక్రొవ్వత్తులకొరకు ప్రత్యేకము నిర్మింపబడిన గృహములలో పర్వతప్రాయములుగా నిలవయున్న క్రొవ్వత్తులపెట్టెలను జూచువానికి నిశ్చయముగా విభ్రమము గలుగకపోదు. అయినను ఇప్పుడు మనబాజారులలో నమ్మెడి క్రొవ్వత్తులు ముప్పాలికమువీసములు క్రొవ్వు గలసిన పరదేశపువత్తులె గాని పరిశుద్ధమయిన పెరోఫిన్ స్వదేశపువత్తు లెక్కడను అంతగా కానుపించకున్నవి.

ఈవత్తులను కేవలము పెరోఫిన్‌తోనే తయారుచేయుటకన్న సామాన్యముగా నూటికి **5** మొదలు **15** భాగములవరకును స్టియరిక్ ఆసిడ్డు **(Stearic aeid)** ను కూడ కలుపుచున్నారు. పరిశుభ్రపరిచిన పెరోఫిన్ మిక్కిలిప్రకాశమానముగ వెలుగగలదు. కాని దీనిలో నించుక స్టిరైను కూడ కలిపినచో వత్తికి దృఢత్వము కలిగి ఉష్ణాధిక్యమువలన వంగిపోకుండ గాపాడును.

## స్టిరైనును తయారుచేయువిధము

స్టిరైనును తయారుచేయువిధమునుగూర్చి కొంత చెప్పవలసియున్నది. ప్రప్రథమమున చీవరల్ అనునాతడు గే. ల్యూసాల్ అనునాతనితో భాగస్థుడుగా జేరి **1825** సంవత్సరమున యాస్టిరియక్ ఆసిడ్డును తయారుచేయుటకొరకు ఒకయంత్రశాలను స్థాపించెను. కాని ఇట్టినూతనయంత్రశాలను స్థాపించుటకు తగుధైర్యసాహసములును వ్యవహారజ్ఞానము యంత్రశాల నమర్చుటకు కావలసినయనుభవము రసవాదశాస్త్రపరిచితియు ఒక్కనియందే కూడియుండుట దుస్తరము. కావున వీరు చేసిన యీమొదటి ప్రయత్నము విఫలము కావలసిన దాయెను. భూమిని దున్ని విత్తనములను చల్లి సేద్యము చేయుటమాత్రమె వీరిపని అయ్యెను. తుదకు అందలిఫలితములను యమ్. డీ. మిల్లి అనునాతడు అనుభవించవలసినవా డాయెను. ఈతడు **1832** వ వత్సరమున మిక్కిలి ప్రశస్తమయినస్టిరైనును తయారుచేయుటమాత్రమే గాక స్టిరైనువత్తు లనుపేరితో క్రొవ్వత్తులను దయారుచేయుటకుకూడ ప్రారంభించెను.

స్టియరైను అనగా క్రొవ్వును పరిశుభ్రపరచి దానినుండి తీసినపదార్థమే గాని వేరొండు కాదు. దీనిని ఈ క్రిందివిధముగా దయారుచేయుదురు.

క్రొవ్వును మొట్టమొదట ఒక పెద్దకఱ్ఱతొట్టెలో వేయుదురు. ఈకఱ్ఱతొట్టెలు ఇంచుక ఆదోకుగా నుండునటుల ఓకు లేక సీడరుకఱ్ఱతో దయారుచేయబడి నాలుగుమూలలను బలమయినయినుపబందులతో బిగియింపబడియుండును. దీనిఅడుగుభాగమునుండి లోనికి తీసికొనిపోవుటకు ఒక రాగిగొట్టమును పెట్టెలోపల గుండ్రముగా చుట్ట చుట్టి, దానికంతకును సన్నరంధ్రములు పొడిచియుంతురు. దీనిమధ్యభాగమున నిలువుగా ఒక యినుపయిరుసును అమర్చి ఆయిరుసునకు చుట్టును బావుల నమర్చియుంతురు. క్రొవ్వు నుండి స్టియరైను తయారుచేయుటకు ఇట్టివి నాలుగుతొట్టెలు కావలసియుండును.

మొదటితొట్టెలో క్రొవ్వును వేసి అందులో కొంతసున్నమును వేసి నీళ్ళు పోసి పలచనిమీగడవలె నుండునటుల బాగుగా కలియబెట్టుదురు. ఆరంభమునందును పిమ్మట చిరకాలమువరకునుగూడ 100 పౌనులక్రొవ్వునకు 16 పౌనులసున్నమువరకును వేయుచుండెడివారు. కాని ఇది క్రమక్రమముగ తగ్గింపబడినది. ఈతొట్టెకు పైమూత గట్టిగ బిగియించి క్రిందిరాగిగొట్టమునెంబడిని తొట్టెలోనికి ఆవిరిని పంపి లోనిపదార్థమును 3 గంటలవరకు ఉడకపెట్టుదురు. లోనిపదార్థము ఉడుకుచుండునంతసేపును తొట్టెమధ్యనుండుయినుపయిరుసును త్రిప్పుచుండుటమూలమున లోనిక్రొవ్వును సున్నమును బాగుగా కలియబెట్టుచుందురు. ఇందువలన క్రొవ్వుపదార్థములో సున్నము కలియుటతోడనే క్రొవ్వునందలివివిధపదార్థములను భేదించి గ్లిసరైను (Glycerine) ను వేరుచేయుచు కేల్ సియంస్టీరేటు, (Calcium Stearate) ఓలేటు (Oleate) అనుపదార్థములు ఏర్పడుచున్నవి. ఈపని పూర్తి అయినది లేనిది కనుగొనుటకుగాను మరుగుచున్నపదార్థము నొకగరిటెడు వెలుపలకు దీసి చల్లార్పవలయును. చల్లారినవెనుక నయ్యది మిక్కిలి నునుపుగలదిగాను గట్టిగాను పెళుసుతనముగలదిగాను ఉండి రోటిలో వేసి దంచినపుడు మెత్తనికాటుకవలె అయినచో నయ్యది బాగుగా తయారయినదని చెప్పవచ్చును. పిమ్మట ఆవిరిని కట్టివేసి యీక్రొవ్వును పూర్తిగా చల్లారనిచ్చినచో క్రొవ్వును సున్నమును కలిపి యొకసాంద్రమయినముద్దగా నేర్పడును.

పిమ్మట నీముద్దను త్రవ్వియెత్తి ప్రతివిషయమునందును వెనుకటితొట్టెవలెనే చేయబడినరెండవతొట్టెలో వేయవలెను. తదుపరి యీ 2 వ తొట్టెలో సున్నముకన్న

3 వంతు లెక్కవగా గంధకపుదృతిని కలిపి వెనుకటిరీతినె మరుగబెట్టి కలియబెట్టుచుండవలెను. ఇట్లు చేయుచున్నచో నున్నమునందలిపదార్థములు భేదింపబడి కేల్సియము సల్ఫేటు (Calcium Sulphate) అడుగుభాగమునకును ఫేటీఆసిడ్డు (Fatty Acid) ఉపరిభాగమునకు దళమైనపొరగాను ఏర్పడగలవు. ఈవిధముగా కొంత సేపటివరకును చల్లారనిచ్చి ఆవెనుక పైభాగమునకు చేరుకొనినక్రొవ్వుపదార్థమును వేరుగా దీసి 3వ తొట్టెలో వేయవలయును.

ఇచ్చట నీపదార్థమంతయును ఆవిరితోడను నీటితోడను పరిశుభ్రపరచవలయును. తదుపరి యీపదార్థమును కరుగునంతవరకు కాచి పిమ్మట అందుకై టిన్‌తో తయారుచేయబడినతొట్టెలలో బోసి ఒకగదిలో నిలవయుంతురు. ఈగదిలోనివాయువు 68 మొదలు 86 డిగ్రీలఉష్ణాధిక్యమును కలిగియుండవలయును. ఇట్లు ఆఅచ్చులు రవకట్టువరకును **(Granular or Crystalline)** 2, 3 దినములవరకును ఉంచవలయును.

పిమ్మట ఈఅచ్చులను దీసి కేన్వాసుగుడ్డలమధ్యను వేసి అదుముడియంత్రములో నుంచి నెమ్మదిగా అదుముటకు ఆరంభించి అందుండి ద్రవరూపక మగు ఓలిక్ ఆసిడు **(Oleac Acid)** పూర్ణముగా వచ్చువరకును క్రమక్రమముగా నొక్కుట హెచ్చించవలెను. ఆదృతి స్రవించుట నిలచినవేగమె యంత్రమును నిలిపివేసి పలచగాను గట్టిగాను ఉండునట్టి యీపచ్చిస్టియరైనుఅచ్చులను దీసి పూర్వపురీతిగానే తయారుచేయబడిన మరియొకతొట్టెలో వేసి ఆవిరితో మరికొన్నిగంటలవరకును మరుగబెట్టవలెను. ఆవెనుక క్రొవ్వుపదార్థమును వేరుగా టిన్‌తొట్టెలలోనికి దీసి వేరుగా నుంచి చల్లారనియ్యవలయును. ఇట్లు వీనిని చల్లార్చుచిన్నగదిలోనివాయువు పూర్వముకన్న కొంచము ఎక్కువగా అనగా 86 ఫారన్‌హీటుడిగ్రీలవరకును ఉండవలెను. ఈతొట్టెలలోనిపదార్థమునకు స్ఫటికవర్ణము **(Crystalline)** వచ్చువరకును ఉండి పిమ్మట దానిం దీసి ముక్కలు చేసి పిండివలె దంచవలయును. ఈపిండిని నార, వెంట్రుక మిశ్రమముగా నేసినసంచులలో వేసి బలమైన మరియొకఅదుముడియంత్రములో వేసి నొక్కవలయును. ఈసారి పనిచేయుయంత్రము వెనుకటిదానివలె గాక పని జరుగుచున్నంతకాలమును లోనిపదార్థమునకు వేడిని కలిగించుటకు తగినయేర్పాటులు చేయబడినదిగా నుండును. పనిలో బెట్టుటకుపూర్వమె యీయంత్రమును బాగుగా వేడిచేసికొందురు. దీనికి ఇయ్యవలసినవేడి

యును నొక్కుడియును అందు పనిచేయబడుచున్నపదార్థమునుబట్టి మారుచుండును. కాని సామాన్యముగా చదరపుటంగుళమునకు 6 టన్నులబలము గలనొక్కుడియును 120 ఫా. డిగ్రీలవేడిమియు నియ్యవచ్చును. స్టిరైనుఅచ్చులనుండి చమురును పూర్ణముగా దీసివేయుట కష్టముగా కానుపించుటచేతనే యీతడవ వేడిని కలిగించవలసివచ్చినది. యీయంత్రమును పూర్ణమైనబలముతో నొక్కినపిమ్మట ఆస్థితిలో 15 నిముషములు ఉంచవలయును. ఈవిధముగా దయారుచేయబడిన అచ్చులయొక్క అంచులను కత్తితో సరిగా చెక్కి ఆముక్కలను తరువాతను తయారుచేయబడుఅచ్చులలో వేయుచుందురు. ఇప్పుడు యీస్టిరైనుఅచ్చులు క్రొవ్వొత్తుల జేసికొనుటకు సిద్ధముగా నుండును.

## దారపువత్తులు.

ఇప్పుడు మనము క్రొవ్వొత్తులను దయారుచేయుటకు ఉపయోగించుచున్న 3వస్తువులంగోను పెరొఫిన్ స్టిరైను వీనింగూర్చి కొంతవరకు ముచ్చటింపబడినది. ఇక దారపువత్తులనుగూర్చిమాత్రము కొంతే చెప్పవలసియున్నది.

క్రొవ్వొత్తులమధ్య నుపయోగించెడివత్తి సామాన్యముగా నూలుతోనే చేయబడుచుండును. ఈవత్తికి ఉండవలసిన ముఖ్యమగుగుణములు:—చమురును బాగుగాపీల్చుకొను శక్తిని గలిగియుండుటకు సూక్ష్మనాళములను గలిగియుండుట, వత్తి సులభముగాను ఆద్యంతములు సమానముగాను పరిపూర్ణముగాను కాలుటయును తక్కువబూడిద నిచ్చుటయు, ఈవత్తిని అల్లునపుడు మొదటినుండి చివరవరకు ముళ్ళు గాని గంట్లు గాని లేక సమానమైనలావును గలిగియుండునటుల జూచుకొనుటయు. క్రొవ్వొత్తులను జేయుపదార్థములతారతమ్యములనుబట్టి యీవత్తులను దయారుచేయువిధముకూడ భేదపడుచుండును. వివిధమైనవత్తులను అనగా మైనము, పెరొఫిన్, స్టిరియేను, వీనిగూడికలుమున్నగు అనేక విధము లగువత్తులను కరగించుటకు కావలసినవేడి ఆయాపదార్థములనుబట్టి మిక్కిలి భేదపడుచుండును. ఒకపదార్థములో బాగుగా ప్రజ్వలింపగలిగిన నూలువత్తి మరియొకపదార్థములో నెమ్మదిగా కాలుటకైన శక్తి చాలకయుండును. కాబట్టి వేరువేరుపదార్థములయందు అందు కుపయుక్తమైన ప్రత్యేకవిధ మగువత్తినిమాత్రమె ఉపయోగించుట మిక్కిలి ఆవశ్యకము. ఇయ్యది క్రొవ్వొత్తులను తయారుచేయు ఒకముఖ్య మగు రహస్యము.

మార్షల్ కంపెనీవారు చేయుచున్న యీ యావిరిబానలలో కట్టుగాని యిటుక సే యితరపొట్టుగాని కాలుటకు వీలుగానుండునటుల పొయ్యిగదిని పెద్దదిగా నుంచుచున్నారు. రస్టన్ పోక్టారుకంపెనీవారుకూడ కట్టెలు మున్నగునవి కాల్చుటకుఁ బొయ్యిగదిని పెద్ద దిగా నుంచుటమాత్రమేగాక యందు రంపముపొట్టు మున్నగునవి కాల్చునపు డాపొట్టంతయు గట్టిగా గడ్డకట్టుకొనిపోయి (Clogging) యడుగునుండి గాలిరాకుండ నాటంక పఱచునపు డాబుగ్గినంతెను గలుపుటకు 16 వ పటమునందు చూపఁబడినటుల పొయ్యి కమ్ములయడుగున నొకబావును కొన్నికమ్ములను నేర్పాటుచేసియున్నారు. ఈధూమశకట పుగొట్టముల యావిరిబాన నమర్చుటలోఁ దక్షిణకార్నిషు, లంకాషయిరు బానలవలె గష్టముగా నిటుకసున్నములతోఁ గట్టవలసిన యావశ్యకత యెంతమాత్రము నుండదు. ఇందు జలమున కుష్ణము తగిలెడి ప్రదేశ మెక్కువగా నుండుటచే దక్కువపుల్లలతోడనె యెక్కువ యావిరి యుత్పత్తియగుచుండును.


ఈబాననుండి యావిరిని యంత్రమునకు గొనిపోవు నావిరిగొట్టమును బానలోపలి భాగమున వెన్ను వెంటనె కొంతవఱకు తీసికొనిపోయి యచ్చట నాగొట్టముయొక్క పై భాగమున గొన్నిచిన్నచిన్నరంధ్రములను జేయుదురు. అందువలన గొట్టములో కేవలము నావిరియే గాని నీ రెంతమాత్రమును ప్రవేశింపఁ జాలకుండును. మన మట్టిజాగ్రత్తను బుచ్చుకొనకపోయినయెడ నాగొట్టమువెంబడిని నీరుకూడ పోయి స్థాపకములో ప్రవేశించి యచట నావిరియొక్క యుష్ణాధిక్యమును చాలవఱకు తగ్గించుటవలన నావిరియంత్రముయొక్క బలము చాలవఱకు తగ్గిపోవుటమాత్రమేగాక యొక్కొక్క సమయమున యంత్రమునే నిలిపివేయుచుండును. మనము శీతలకాలములో వాతావరణయందలి యతిశీతలవాయువు మనశరీరము సోఁకి దేహమునందలి యుష్ణము గొనిపోవుచుండుటచే మన తనూలతలు చలిచే బాధపడకుండుటకు ఉన్నివస్త్రములను ధరియించుకొనుచుండునటుల నావిరిబానలవిషయమునఁగూడ వెలుపలిచలిగాలి సోఁకుటచే బానయందలి యుష్ణము వ్యర్థముగాఁ బోకుండునటుల నావిరిబానలపై వెంట్రుకసంబంధమగు గొంగళులు మున్నగునవి చుట్టి యాపైన కఱ్ఱకమ్ములను కట్టి అందుపయి పలుచని యినుపరేకును గట్టుచున్నారు. ఇందువలన ఫుల్లకర్చు చాలవఱకు తగ్గను. ఈవిధముగా రేకు మూయఁబడిన బానయె 15వ బింబమున జూపఁబడినది.

## కార్నిషుబాన.

## (CORNISH BOILER.)

లిన్కొలిన్ లోని రస్టన్ ప్రోక్టారు కంపెనీవారివలనఁ జేయఁబడినది.

లోపలియాకృతి.




17-వ బింబము.


## లంకాషయరుబాన

## LANCASHIRE BOILER.

### చివర లోనివెలుపలి యాకృతులు.

### End Elevation and Section.

### రెండుగొట్టములు.




18 వ బింబము.

ఈకార్నిషు, లంకాషయిరు బానలు ఈదినములలో నమితముగా గొప్పయంత్రశాలలయందెల్లయెడల నుపయోగింపఁబడుచున్నవి. ఇవి పూర్వపుబానల కన్నిటికన్నను మిన్నయైయున్నవి. ఈబానలను పైపటమునందు గనఁబరుపఁబడినటుల ఇనుపరేకులను గుండ్రముగా వంచి చేయుదురు. ఇది 3 అడుగుల 10 అంగుళములు మొదలు 8 అడుగుల 6 అంగుళముల వ్యాసమువరకు చేయబడును.

ఇట్లు గుండ్రముగా వంపఁబడిన ఆ. వెలుపలిగుల్ల. దీనిలోపల మ. లోపలిగుల్ల యొకటి అమర్చఁబడియుండును. మ. (బిం 18) లోపలిగుల్లయొక్క వ్యాసము. ఇది ఆ. వెలుపలిగుల్లలో సగమునకు మించియుండును. మ. లోపలిగుల్లయందే పొయ్యిగది యేర్పఱుపఁబడియుండుట 18 వ బింబమునందు కుడిభాగమున జూపఁబడిన పొయ్యికమ్ములవలన దెలిసికొనవచ్చును.

నిలువున లోనియాకృతి (Longitudinal Section.)





19 వ బింబము.

'కార్నిషు' ఆవిరిబాన.

CORNISH BOILER.

చివరను లోనియాకృతి.

End Section.




20 వ బింబము.

కము పైబింబమున కుడివైపున మాఁకఁ డినపొయి్య డమ శ్రలఁలన పొయి్య యొక్కయు, దానినంటి ఎ స్థా భాగమున నుండు దిమ్మయొక్కయు స్వరూప ౦నములను పైపటములవలనఁ దెలిసికొనవచ్చును. ఈపొయి్యగదిలోకాలెడి మంటలుబాణముఖములు చూపుచున్న మార్గమున మ. లోపలి గుల్లలోనుండి బానయొక్క వెనుకటి చివరవఱకునుబోయి యచ్చటనుండి ప.ప (బింబము20) ప్రక్కమార్గములవెంట ముందువైపునకువచ్చి తదుపరి 20వ పటమున బాణముఖమునచూపుచున్న రీతిని కి.క్రిందిమార్గములోఁ బ్రవేశించి దానివెంబడినివెనుకకుఁబోయి యచ్చటనుండి పొగగొట్టమునకుఁ బోవును. ఈవిధమగుబానలలో మిక్కిలి వేడితగిలెడి భాగము మ. లోపలి గుల్లగొ యున్నది. కాఁబట్టి బానలో కట్టెలు మండుచున్నంతవఱకును లోపలిగుల్ల మ. యొక్క యుష్ణోగ్రత (Temperature) యెక్కువగా నుండుటచే నయ్యది లంబప్రసారమును (Linear Expansion) జెంది యనఁగా పొడవుగా పెరిగి బానలోని నిప్పులు తీసివేయుటతోడనే యుష్ణోగ్రత తగ్గుటవలన సంకోచనము (Contraction) చెందుట అనగా ముడుమగొని పొడవునందు తగ్గుటచే నీలోపలిగుల్ల వెలుపలిగుల్లతో జతపరచినబోలుటుండెడు మేకులు కదలి సడలిపోవును. ఆ మేకులు కదలక దృఢముగానున్నయెడల నాస్థానమున బానయొక్క రేకే బీటలు తీయవలసియుండును.

## రామమోహనుని స్వాతంత్ర్యాభినిరతి.

---

రామమోహనుఁడి ట్లొక్కయెడ లౌకికవ్యాపారములయందును ఒక్కయెడ మత చర్చలయందును మునిఁగియున్నను, తాను తనయిరువదిరెండవయేఁట బ్రారంభించిన యాంగ్లవిద్యయందుమాత్రము శ్రద్ధను విడచినవాఁడు కాడు. అతఁ డాంగ్లేయవిద్యయం దభివృద్ధి నొందుచున్నకొలందిని పాశ్చాత్యరాజ్యాంగవిషయములం దాతనికి శ్రద్ధ హెచ్చుచుండెను. అందు ముఖ్యముగ ఫ్రాన్సుదేశవిప్లవ మాతనిచిత్తము నాకర్షించెను. ఫ్రాన్సుదేశవీరాగ్రగణ్యుఁ డగు నెపోలియనునం దాతఁ డధికానురాగము గలిగి యాతనిదిగ్విజయముల వినినప్పుడెల్ల నత్యంతోత్సాహభరితుఁ డగుచుండెను. కాని కొంతకాల మైన పిదప నెపోలియను నిర్జింపఁబడె నని తెలిసికొన్నప్పు డాతనియుత్సాహమునకుఁ గొంత భంగము గలిగెను కాని యంతమాత్రమున నాతనిస్వాతంత్ర్యాభినిరతి యొక్కింతయు నొక్కవోక యకుంఠితమై యుండెను. ఆతఁ డనుదినమును వార్తాపత్రికలయం దీ విషయముల నత్యాతురతతోఁ జదువుచు నం దేశమునందైన నేజాతివారియందైన స్వాతంత్ర్యపక్షమున కపజయము కలిగిన దవి కనుఁగొనె నేని యాతనికన్నులనుండి శోకబాష్పములు జాలువాఱుచుండెడివి. ఇట్లాతఁడు తనజీవితాదర్శ మగుమతసంస్కారమునందుఁ దాను గోరినస్వాతంత్ర్యమును స్వేచ్ఛయు రాజకీయవిషయములయందును గోరుచుఁ దన జీవితము నంతను మతరాజకీయవిషయాభివృద్ధికై గడప నిశ్చయించుకొని వానికొఱకు విరంతరము పాటుపడుచుండెను.

## రామమోహనుఁ డుద్యోగమును చాలించి కలకత్తాలో నివాస మేర్పఱచుకొనుట.

---

రామమోహనునిజనకుఁడు చనిపోయినయనంతరము జగన్మోహనుఁడే పితార్జితక్షేత్రములను చూచుకొనుచుండెను. 1811 వ సంవత్సరమున జగన్మోహనుఁడుగూడ కాలధర్మము నొందుటచే, దండిరియాస్తి కంతకు రామమోహనుఁడే కర్త యయ్యెను. కాని

యాతని కాయాస్తి సులభముగ స్వాధీనము కాలేదు. అతనివిరోధు లగుబంధువుల ప్రోత్సాహముచే నాతనిజననియె న్యాయసభల కెక్కి యాయాస్తి రామమోహనునకుఁ జెందఁగూడ దని వాదించెను. తుదకనేకసంవత్సరములకు న్యాయసభవారు రామమోహనునిపక్షముననె తీర్పు చెప్పిరి. 1814 వ సంవత్సరమున రామమోహనుఁడు దొరతనము వారియుద్యోగమును చాలించుకొని కలకత్తానగరమున కేఁగి యచ్చటఁ దనజీవితమునంతయు మతవిషయికకార్యములఁ గడపఁ దలంచి యాపురముననె తనశాశ్వతనివాస మేర్పఱచుకొనెను.

## రామమోహనుఁ డాత్మీయసభ స్థాపించుట.

రామమోహనుఁడు కలకత్తాలోఁ బ్రవేశించినమఱుసటివత్సరముననె వేదాంతము ననువదించెను. మఱియు, నావత్సరముననె మతసత్యముల వెల్లడించుటకును వేదాంతవిషయములఁ జర్చించుటకును 'ఆత్మీయసభ' యనుపేరిట నొకసమాజమును నెలకొల్పెను. రామమోహనుఁడు రంగపురమునందు జేయుచువచ్చినసభలవలనను చర్చలమూలమునను నాతనిఖ్యాతిని వినియుండుటచే కలకత్తాలోనివిద్యాధికుల కాతనిపై నమితగౌరవము గుదురుపడెను. అతఁడు కలకత్తా ప్రవేశింపఁగనె వారందఱు నాతనిచుట్టును జేరి గురుభావమునఁ బ్రేమించుచుండిరి. వారిలో ననేకులు రామమోహనునియాత్మీయసభయందు సామాజికులైరి. అందు గొంద రమితభాగ్యవంతులును జమీందారులు నై కోటికి పడగ లెత్తియుండిరి. వారిలో ద్వారకనాథటాగోరు అనువాతఁ డధికధనసంపన్నుఁ డై కలకత్తాయందే కాక ఖండాంతరములయందును పేరుమోసియుండెను. వీరుగాక యందు గొందఱుపండితులును విద్యావంతులుఁగూడ జేరియుండిరి. వీరిలో రాజనారాయణబోసు, పండితశివప్రసాదమిశ్రుఁడు, హరిహరానందతీర్థస్వామి అనువారలు సుప్రసిద్ధులు. ఇందు మొదటియాతఁడు కొంతకాల మైనపిదప ఆదిబ్రహ్మసమాజమున కధ్యక్షుఁ డయ్యె. మిగిలినయిరువురును రామమోహనునియాంతరంగికు లై శ్రుతిస్మృతులనుండి నిర్వచనముల నుదహరించుటయందు రామమోహనునికి మిగులఁ దోడ్పడుచుండిరి. అందు హరిహరానంద తీర్థస్వామినిగూర్చి యింతదనుకఁ గొంత ముచ్చటించియుంటిమి. అయినను నీతనిగూర్చి యింక నొక్కింత చెప్పవలసియున్నది.

## హరిహరానందతీర్థస్వామి.

ఈసన్యాసియొక్క మొదటిపేరు నందకుమారుఁడు. ఈతఁడు హుగ్లీజిల్లాలోఁ జేరిన 'మాల్పరా' యనుగ్రామమున జన్మించెను. అచ్చట నాతఁడు సంస్కృతవిద్యయం దాఱితేరి బాల్యముననె సన్యసించి పుణ్యస్థలసందర్శనార్థమై దేశసంచారము గావించుచు రంగపురమున కేతెంచెను. అచ్చట నాస్వామి రామమోహనునితో గాఢమైత్రి వాటించి యాతనితోఁ గలసి కలకత్తాకు నేగుదెంచెను. అట్లు వచ్చునపు డాతఁడు తనవెంటఁ దనచిన్నతమ్ముఁడగు రామచంద్రుని దోడికొనివచ్చి రామమోహనునియధీనమున నప్పగించెను. రామమోహనుఁ డాబాలుని గొంతకాల మైనపిదప బ్రహ్మసమాజమునకు ప్రధమాచార్యునిగ నియమించెను. ఈబాలుఁడె పిదప పండితరామచంద్రవిద్యావాగీశుఁ డని పిలువఁబడుచుండెను.

## ఆత్మీయసభ చాలింపఁబడుట.

ఆత్మీయసభ స్థాపింపఁబడిన రెండుసంవత్సరములవఱకు సభలు మాణిక్యతులయందలి రామమోహనునియారామగృహమున జరుపఁబడుచుండెడివి. ఆసభలయందు శివప్రసాదమిశ్రుఁడు వేదమంత్రములఁ బఠించుచుండెడివాఁడు. గోవిందమాల యనువిఖ్యాతగాయకుఁడు రామమోహనవిరచితము లగుసంకీర్తనముల గానము చేయుచుండెడివాఁడు. ఇట్లు రెండువత్సరములు గడచినపిదప నాత్మీయసభ యొకస్థలమునుండి వేఱొకస్థలమునకు మార్పఁబడుచుండెను. తుదకు 1819వ సంవత్సరమున నాత్మీయసభ చాలింపఁబడెను. రామమోహనుఁడు దనపైఁ దనమేనల్లుఁడును వర్ధమానమహారాజును దెచ్చిన యభియోగములలోఁ జిక్కుకొనుటచేతను, యూనిటేరియన్ సంఘమును స్థాపించుగార్యములలో మునిఁగియుండుటచేతను, ఆత్మీయసభ కొన్నివత్సరములవఱకు నిలుపుచేయవలసివచ్చెను.

## రామమోహనుఁడు విగ్రహారాధనగూర్చి వాదించి తనప్రతిపక్షు నోడించుట.

ఆవత్సరముననె రామమోహనునకును సుబ్రహ్మణ్యశాస్త్రి యనుదక్షిణదేశపండితునకును విగ్రహారాధనమునుగూర్చి ప్రబలమైనవాదము జరిగెను. ఆకాలమున బూర్వాచారపరాయణులకు నాయకుఁడగు రాధాకాంతదేవునిసమక్షమునను కలకత్తాపౌరప్రముఖులయెదుటను నీవాదము జరుపఁబడెను. రామమోహనుఁడు తననిరుపమానపాండితిచేతను నసమానప్రజ్ఞచేతను తనప్రతిపక్షునితో హోరాహోరీని వాదమునకు ఢీకొనితుదకు వాని నవలీల నోడించె నని చెప్పుదురు.

## రామమోహనుఁడు ప్రచురించినగ్రంథములు.

ఇట్లు రామమోహనుఁడు కలకత్తాలోఁ బ్రవేశించిన యీయైదువత్సరములలోనే తనవిపక్షులపై జయభేరి మ్రోయించి యొకటివెనుక నొకటి యనేకసుప్రసిద్ధగ్రంథములఁ బ్రచురింప దొరకొనెను. ఆగ్రంథములవివరము నీక్రిందఁ బొందుపఱచుచుంటిమి.

1815 సం-- వేదాంతము ననువదించెను.

1816— వేదాంతసారసంగ్రహమును బెంగాలీ హిందూస్థానీ యాంగ్లేయ భాషలలో విరచించెను. ఈశ కేనోపనిషత్తుల నాంగ్లేయ బెంగాలీభాషలలోనికి పరివర్తన మొనర్చెను.

1817— కఠ ముండకోపనిషత్తులు బెంగాలీ యాంగ్లేయభాషలయందును మాండూక్యోపనిషత్తు బెంగాలీభాషయందును భాషాంతరీకరించెను. హిందూఆస్తిక్య మనుగ్రంథమును బెంగాలీ యాంగ్లేయభాషలలో రచించెను.

1818— సహగమనమును ఖండించుచు బెంగాలీ యాంగ్లేయభాషలలో కరపత్రములఁ బ్రచురించెను. ఱియు గాయంత్రీమంత్రార్థమును బోధించుచు మఱియొకకరపత్రమును ప్రచురించెను.

1813— ఆత్మీయసభను స్థాపించెను. సుబ్రహ్మణ్యశాస్త్రితో విగ్రహారాధన గూర్చి వాదించెను.

1820— సహగమనముగూర్చి యాంగ్లేయభాషలో మఱియొకకరపత్రమును వెలువరించెను.

# మహర్షి దేవేంద్రనాథచరిత్రము.

## వంశప్రశంస.

దేవేంద్రనాథునిపూర్వులు చిరకాలమునుండి 'ఠాకరు లేక టాగోరు' అనుబిరుదుతోఁ బిలువఁబడుచుండిరి. టాగోరనునది నాయకపదతుల్యమై మిక్కిలి ఘనత వహించినవారి కీయఁబడి యమితగౌరవచిహ్నమై యుండెను. ఇపుడు సుప్రసిద్ధిఁజెందిన శ్రీమహారాజ సర్ జ్యోతీంద్రమోహనటాగోరు కె. సి. యస్. ఐ. గారీవంశస్థులే. వీరిపూర్వులు చిరకాలముక్రిందట జెస్సోరుమండలములో నివసించుచుండిరి. అష్టాదశశతాబ్దారంభమునఁ బంచాననటాగోరు తననివాసస్థానమును విడిచి ఫోర్టువిల్లియమునకు వచ్చి యచ్చటనే నివాస మేర్పఱచుకొనెను. అతనికుమారుఁడగు జయరామటాగోరనునతఁ డిర్వదినాల్గుపరగణాల కధికారిగా నుండి యమీ ననెడిమహాపదము నంది మిగుల కీర్తి వడసి పాతుర్యఘట్టముకడ నొకదివ్యమందిరమును గట్టించి 1762వ వత్సరమున మృతిఁజెందెను. అతనికి నల్వురుపుత్త్రులు గల రందు ద్వితీయుఁడగు నీలమణిటాగోరు ప్రసిద్ధిఁజెందిన ద్వారకనాథటాగోరుతండ్రి యగు రామలోకనటాగోరుతండ్రియే.

పాశ్చాత్త్యులచే రాజా ద్వారకనాథటాగోరని మన్నింపఁబడునితని నాకాలములో భరతఖండమున మించినవా రెవ్వరును లేరు. ఇతఁడు సద్బ్రాహ్మణవంశసంభూతుఁడైనను, నితనిపూర్వు లొకరు మహమ్మదీయులచే వండఁబడినమాంసము నప్రియత్నముగాఁ దెలియక వాసనచూచినమహాదోషమునకై తద్వంశస్థు లందఱును వెలివేయఁబడిరి! అయినను, ఈకాలములోఁగాని యేకాలములోఁగాని వెలి భాగ్యవంతులకడఁ దన పటుత్వమును జూపనేరదు గదా! ద్వారకనాథుఁడు కోటికిపడగెత్తిన యమితధనవంతుఁడై యుండెను. అతఁడు న్యాయవాది. ఇందుమూలమున వచ్చెడియాదాయమే గాక యతఁ డిరువురుపశ్చిమదేశస్థులతోఁ గూడి విదేశవ్యాపారము చేయుచుండుటచే దాని వలనఁగూడ మితములేనిధనము ప్రతివత్సరమును వచ్చుచుండెను. భాగ్యమునకుఁ దోడుగా

నతనిపాండిత్యమును, దేశాభివృద్ధికరము లగునభిప్రాయములును, ; సువాసన యిచ్చినట్లు మఱింతకీర్తిని సంపాదించెను. సహగమనమును మాన్పుటయందును, హూణకలాశాలలరీతిని విద్య నేర్పుహిందూకలాశాలను స్థాపించుటయందును శ్రీరాజారామమోహనరాయలకుఁ దోడ్పడిన దితఁడే. వేయేల? సంఘవిద్యాశిల్పకలారాజకీయవిషయములలో నీతనిపేరు లేని దాకాలములో లేనే లేదు. రామమోహనరాయలచే స్థాపింపఁబడినపరిశుద్ధాస్తికసమాజమునుకూడ నితఁడు కొంతకాలము నడపుచుండెను. శ్రీరాజారామమోహనరాయలు మొట్టమొదట సీమకుఁ బోయి యచ్చటనే యస్తమించినవెనుక, 1841వ వత్సరమున ద్వారకనాథుఁడును సీమకేగి బ్రిస్టలునగరమున గతించినతనప్రియమిత్రునకొకగొప్పసమాధిని గట్టించి, యటనుండి ఫ్రాన్సుదేశమునకుఁ బోవఁగా నీహిందూదేశస్థునిఘనతను విని యాదేశాధిపతి, మహారాజుల నాహ్వానముఁ జేసినట్లు రావించి తనదర్శన మిచ్చుటయే గాక యతనికి గొప్పవిందును జేసి బహూకరించెను. అప్పుడు పారిసునగరములో విద్యాభ్యాసముఁ జేయుచున్న మోక్షమూలరుభట్టాచార్య లీతనిని మహారాజువలె జీవించినవానిగా వర్ణించెను.

ద్వారకనాథుఁడు 1842వ సంవత్సరములో హిందూదేశమునకుఁ దిరిగివచ్చి మరల 1845వ వత్సరములో సీమకుఁ బోయి యచ్చటనే లండనునగరములో మఱుసటి సంవత్సరమున మృతిఁజెందెను.

## బాల్యదశ.

లోకైకప్రసిద్ధి నందినయీద్వారకనాథునకు ముగ్గురుతనయులు గలరు. అందు దేవేంద్రనాథుఁడు ప్రథమపుత్త్రుఁడు. అతఁడు 1817వ సంవత్సరము మేనెలలో జననమందెను. బాల్యమునుండియు నతఁడు తనపితామహిచే నెంతోగారాబముతోఁ బెనుపఁబడెను. ఆమె మిగుల భక్తురాలయియుండి తాను సేవించినయాత్రలన్నిటికిని బాలదేవేంద్రనాథునికూడఁ దోడ్కొనిపోవుచుండెను. పూర్వాచారపరాయణురా లగుతన తండ్రితల్లివలెనే యతఁడును శైశవమున ననేకదేవతారాధనను, విగ్రహపూజను

లోనయ్యెను. రాజా రామమోహనరాయలచే స్థాపింపఁబడినయొక చిన్నపాఠశాలకుఁ బంపఁబడి యతఁ డక్కడ బంగాళీసంస్కృతభాషలు నేర్చినపిదపఁ బదునాల్గవత్సరముల వయసున హిందూకలాశాలలోఁ జేరి హూణపారసీకభాషల నభ్యసించి చక్కనిజ్ఞానమును సంపాదించెను. బ్రహ్మసమాజమును స్థాపించినరామమోహనరాయల నితఁడు కనిపెట్టకయుండలేదు. ఆమహానుభావునిదివ్యచారిత్రమును విని నిత్యమును సాయంకాలవేళ నతఁడు నివసించుతోఁటలోనికిఁ బోయి దైవజ్ఞానమును మతావేశమును గలిగించెడు నతనిసంభాషణమును బాలదేవేంద్రనాథుఁడు వినుచుండువాఁ డని తెలియవచ్చుచున్నది. ఒకనాఁ డతఁడు తనగృహములో మహోత్సవముతో దుర్గపూజ జరుగుచుండఁగా రామమోహనరాయలను దానిని జూచుటకై రమ్మని యాహ్వానముచేయఁబోయెను. అప్పుడాయన యితనివాక్యములు విని యసమ్మతిని దెల్పుకంఠస్వరముతో, "ఏమి వత్సా! దానికి నన్నేల పిలువవలెను? నాకడకుఁ గాదు. నాసోదరునికడకుఁ బొమ్ము." అన నాబాలదేవేంద్రుఁడు రామమోహనరాయలకు విగ్రహారాధనపైఁ గలనిరసనభావమును గ్రహింపఁజాలకపోయెను గాని, యంతటిప్రసిద్ధిఁజెందినమహాపండితుఁ డీవిగ్రహపూజ యన్నతోడనే యేవగింపును జూపుటకు హేతు వేమని మాత్ర మించుక వితర్కించెను. తరువాత దేవేంద్రనాథుఁడు మున్ముందు గొప్పవాఁడు కాఁగలఁ డని కొన్నికొన్నియంశములవలన రాజా రామమోహనరాయలు గ్రహించినట్లు తెలియుచున్నది. అందుచేతనే యాతఁడు సీమ కేగునప్పుడు దేవేంద్రనాథుని బిలిచి ప్రియవాక్యములతో నతనికడ సెలవుపుచ్చుకొని వెళ్లెనఁట! అట్టిశ్రీమంతుఁ డగుదేవేంద్రుఁడు మహారాజభోగములోఁ బుట్టి పెరిగినవాఁ డని స్పష్టమగుచునే యున్నదికదా. తనబాల్యావస్థనుగూర్చి యతఁడే యీక్రింది విధమునఁ జెప్పియున్నాఁడు.

"భాగ్యవంతు లగుతలిదండ్రులకు జనించి, మహాధనవంతమై ప్రసిద్ధికెక్కినగృహములోఁ జేరి మితిలేనిధనముతో మహారాజభోగ మనుభవించుచు భగవంతుఁ డున్న నేమాత్రము నభిప్రాయము లేకయే నేను పెరిగితిని. జనులందఱు నన్నతిగౌరవముతోఁ జూచుచు సమస్తసౌఖ్యములను గల్గించుచుండిరి. నాపనులను నెఱవేర్చుటకై లెక్కలేనిసేవకులు పిలుచుచుండఁగనే వచ్చి నాకు రవ్వంతయైనను కష్టము తోఁపకుండునట్లు చేయుచుండిరి. నాదగ్గఱ ధనము లేక, నే నిబ్బందిపడఁబోవునప్పుడు, ఎడతెగనిసముద్రతరంగములవలె మితములేనిసొమ్ము నాకడను వచ్చి పడుచుండెడివి. నాహృదయములోఁ

గోరిక జనించుటయే తడవుగా సర్వకార్యములును నత్యంతవేగముతోఁ గొనసాగుచుండె డివి. ఐశ్వర్యమును, సుఖజీవనమును, నన్నేకదుష్కార్యములకుఁ బురికొల్పఁగాఁ నేను వానికి సులభముగా వశమగుచుండువాఁడను. తాత్కాలికసుఖమే నాకప్పుడు ముఖ్యముగా నగపడుచుండెను గాని ముందుమాట యెన్నఁడుఁ గాని నాహృదయములోఁ జొచ్చెడిదికాదు. ప్రాపంచికవిషయము లెల్లను నన్ను మోహపెట్టి యాకర్షింపఁగా నేను వానికి బానిసనై లోఁబడిపోతిని. నే నింద్రియలోలత్వమునఁ బూర్ణముగా మునిఁగిపోయితిని. అంతరాత్మను దానియున్నతపదవినుండి దిగలాగి యాస్థానమునఁ జంచలమైనచిత్తమును నిల్పితిని.”

## ప్ర థ మ ప్ర బో ధ ము.

ఇంతటివిషయాసక్తుఁడై యున్నను దేవేంద్రనాథునిస్థితి యీప్రకారమే సర్వకాలమును నిలిచియుండలేదు. కాలగతిచే మార్పులు సహజముగాఁ గలుగుచుండునుగదా. ఇట్లుండఁగా నతనిపూర్వచరిత్రమునంతను దలక్రిందు చేసెడియొకసందర్భ మతనిగృహములో జరిగినది. ఇతనిని బెంచి పెద్దవానిని జేసినపితామహికి దుర్వ్యాధి సంభవించుటచే నామె యిఁక జీవింపనేరదని నిశ్చయించి యప్పటిదేశాచారముచొప్పున నామెను గంగానదీతీరమునకుఁ దీసికొనిపోయిరి. ఎవ్వరికైనను నవసానకాలము సమీపించునప్పుడు వారిని గంగయొడ్డునకుఁ గొనిపోయి మృతిఁజెందునప్పుడు పాదములను గంగలో నుంచిన పక్షమున వారికి మోక్షము కలుగునని పూర్వులు తలంచి, యింకను బ్రాణ ముండఁగనే వ్యాధిగ్రస్తులను దీసికొనిపోయి హోరున వాన గురియుచున్నను, లేక మంచు దట్టముగాఁ బడుచున్నను గంగాతీరముననే చిన్నకుటీర మేర్పఱచి యక్కడనే మృతినందువఱకును గాచుకొనియుండువారు. ఇట్లే దేవేంద్రనాథునినాయనమ్మకును సంభవించెను. ఆమెకు నప్రతిహత మైనరుగ్ణత కలిగినతోడనే యామె వెంటనే మరణించునని యెంచి యెల్లవారును గూడి నదియొడ్డునకుఁ దీసికొనిపోయిరి గాని యామె మూఁడు నాళ్ళవఱకును మృతిఁజెందనే లేదు. ఆమె మిగుల ధనవంతురాలని చెప్పి యెక్కడను లేనిబ్రాహ్మణులును వచ్చి మంచిసంభావన దొరకు నని చుట్టును జేరి వేదమంత్రములను జపముచుండిరి, వేఱొకకొందఱు హరిసంకీర్తనములఁ జేయుచుండిరి.

# శ్రీరాముని జననకాలనిర్ణయము.

మనదేశమునం దుద్భవించినమహాపురుషులలో శ్రీరాముఁ డగ్రగణ్యుఁడు. శ్రీరాముఁడు త్రేతాద్వాపరసంధిలో జననము నొందె నని ప్రతీతి కలదు. అట్లయిన ద్వాపరయుగపరిమాణము 8 లక్షలసంవత్సరములు గాన అంతకుపూర్వము జననము నొందియుండును. సర్. వాల్టర్ దొరవారు శ్రీరాముఁడు క్రీస్తునకుపూర్వము 1761 సం॥ ఫిబ్రవరి 9 తేదిని జననము నొందినటుల రామాయణమునం దుండినజాతకప్రకారము తేలుచున్నదని వ్రాసిరఁట. కే. వి. లక్ష్మణరావు గారు క్షాత్రియుగములో శ్రీరాము డుండినటులను; క్షాత్రియుగము ఇంచుమించు క్రీస్తుపూర్వము 14 వ శతాబ్దము ప్రారంభమనియు వ్రాయుచున్నారు. ఋగ్వేదములో 10, 93, 14 వ మంత్రములో శ్రీరాముని పే రుండుటచేత శ్రీరాముఁడు ఋగ్వేదమునకుపూర్వమునందే యుండినటుల స్పష్టమగుచున్నది. మఱియు క్రీస్తుపూర్వము 14 వ శతాబ్దములో నీజిప్టుదేశ రాజు రామసేన్ అనువాడు పాలించెనట. అతనికుమారుఁడు సీతాయ్ అనువాఁ డుండెను. ఆసీతాయ్ రామేశ యను దేవాలయమును ఇండియాలో కట్టించెనట. అకాలమునందు హిందూదేశమునకును ఈజిప్టుదేశమునకును విశేషించి మధురతిర్నెల్వేలిజిల్లాలపై వ్యాపించియుండిన పాండ్యదేశమునకును విస్తారవర్తకము జరుగుచుండినటుల తెలియవచ్చుచున్నది. పైకారణముల నాలోచింప సీతాయ్ కట్టించిన రామేశ దేవాలయము ప్రస్తుతపురామేశ్వరమా యని తోఁచెడిని. రామేశ్వరము సేతువునకు ప్రారంభస్థల మగుటచేతను మన శ్రీరామునియం దుండినపూజ్యభావముచేత నే అటుల సీతాయ్ కట్టించెనా యనియు రామసేన్, సీతాయ్ పేరులు మనదేశీయులు పెట్టుకొనెడి రామేశం, సీతయ్య పేరులువంటివే యనియు తోఁచకపోదు. మఱియు నీజిప్టుదేశీయులు పూర్వకాలమునందు లింగపూజానిరతు లైనటుల చరిత్రలయందు కలదు. మనదేశమునందలి శివలింగపూజకు నైగుప్తదేశీయులు గాని వారిలింగపూజకు మనదేశీయులు గాని కారకు లై యుందురని తోఁచుచున్నది. పై కారణములచేత శ్రీరాముడు క్రీ॥ పూ॥ 14 వందల సం॥రములకు పూర్వీకు డని స్పష్ట మగుచున్నది. మఱియు భారతయుద్ధమునందు పద్మవ్యూహములో

జచ్చిన కోసలాధిపతి యగు బృహద్బలుడు శ్రీరామునికి తరువాతను 28 వ పురుషు డని భాగవతము, విష్ణుపురాణము చెప్పుచున్నవి. మఱియు సీతాదేవితండ్రి యగు సీరధ్వజుడు పాండవులకాలమునకు మిథిలానగరము నేలుచుండినబహులాశ్వునకు 29 తరములు పూర్వపువా డని పైపురాణములే చెప్పుచున్నవి. పైకారణముల నాలోచింప శ్రీరాముడు భారతయుద్ధమునకు పూర్వపువాడే గాని తరువాతివాడు కాడని స్పష్టము. ఇప్పటివారు లెక్కపెట్టినప్రకారము పూర్వపువారియాయుర్దాయమును తరము 1కి 30 సం॥ లే యనినను భారతయుద్ధమునకు పూర్వము 8 వందల సం॥ల క్రితమే రాముడుండియుండును. ఆలెక్క ప్రకారము క్రీ॥ పూర్వము 1573 లో జరిగిన భారతయుద్ధమునకు $27 \times 30 = 810$ సం॥ లకు పూర్వము రాము డుండును. గాన, $1573 + 810 = 2383$ క్రీ॥ పూర్వము 24 శతాబ్దములలో రాము డుండును. మ॥ రా॥ శ్రీ రాయబహదూర్ కె. వీరేశలింగముపంతులువారి స్వదేశసంస్థానాధీశులచరిత్రయందు ఉదయపురరాజ్యవృత్తాంతమున వ్రాయుచు క్రీ॥ శ॥ 144 సం॥లో వీసల్లనగరమును స్థాపించిన కనకసేను డనురాజు శ్రీరామునికి తరువాత 63 వ పురుషు డనిరి. దీని ననుసరించియే కాబోలు మ॥ రా॥ శ్రీ, కె. వి. లక్ష్మణరావు గారును, తమమహమ్మదీయయుగములో, రాజపుత్రశౌర్యాగ్నిలో కనకసేనుడు 63 వ తరమని వ్రాసిరి గాని కనకసేనునితరువాత నుండిన బాప్పా 50 తర మని పొరపాటుగా వ్రాసిరి. దీనిని నేను 1908 సం॥ ఆంధ్రకేసరిలో విమర్శించితిని, కాని రెండవకూర్పునందును లక్ష్మణరావుగారు సవరణచేయలేదు, కారణము తెలియదు. దీని నటుంచి రామాయణమునందలి రామునిజాతకమును పరిశీలింతము. రాముని జననఘట్టమునం దీశ్లోకములు కలవు.

శ్లో॥ తతశ్చ ద్వాదశేమాసే చైత్రే నావమికేతిథౌ। నక్షత్రే౽దితిదైవత్యే స్వోచ్చసంస్థేషు పంచసు। గ్రహేషు కర్కటేలగ్నే వాక్పతావిందునాసహ। ప్రోద్యమానే జగన్నాథం సర్వలోకనమస్కృతం। కౌసల్యాజనయద్రామం సర్వలక్షణసంయుతం.

తా॥ పుత్రకామేష్టి యైన 12 మాసములపిమ్మట చైత్రశుద్ధనవమీదినమున పునర్వసూనక్షత్రమునందు గురునితో చంద్రుడు కూడియుండగా కర్కటకలగ్నమునందు కౌసల్యాదేవి శ్రీరామచంద్రుని కనెను. ఆసమయమున 5 గ్రహము లుచ్చస్థితియం దుండినవి. ఇదియే పైశ్లోకముల తాత్పర్యము. పైశ్లోకములప్రకారము చైత్ర

శుద్ధనవమినాడు 5 గ్రహముల కుచ్చస్థితి యెప్పుడును పట్టదు. ఆ యుచ్చస్థితి పట్టిన నవమి నాడు పునర్వసునక్షత్రము రాదు. చూడుడు. ఫాల్గుణ బ 30 నాటికి సూర్యుడు రేవతీనక్షత్రాంత్యకల్పయం దుండి చైత్రశుద్ధ ౧ నాడు మేషరాశిలో ప్రవేశించినయెడల అమావాస్యనాడు రేవతీనక్షత్ర మగును. అట్లయిన నవమినాడు ఆశ్లేషనక్షత్ర మగును; కాని, పునర్వసూనక్షత్రము రాదు, అటుల గాక, అమావాస్యకు పూర్వమే అశ్వనీ నక్షత్రమునందు సూర్యుడు ప్రవేశించినయెడల, నవమినాడు మఖానక్షత్ర మగునుగాని పునర్వసు రానేరదు. అమావాస్య మొదలు నవమివరకు నేదినమునయైనను మేషసంక్రమణ మైనను పునర్వసు రానేరదు. కాన అప్పుడు నవమినాడు పునర్వసూనక్షత్రము వచ్చినది గాన సూర్యు డుచ్చస్థానములో లేడు. చంద్రుడు పునర్వసూనక్షత్రమునం దుండుటచేత ఉచ్చస్థాన మగువృషభమున లేడు. చైత్రశుద్ధనవమిని బుధు డెప్పుడును కుంభరాశి మొదలు వృషభరాశివరకు నుండురాశులలోనే యుండునుగాని ఉచ్చస్థాన మగు కన్యారాశిలో నెప్పుడు నుండడు. రాహుకేతుగ్రహములు క్రీ॥ పూ॥ 8 శతాబ్దమునకు పూర్వము లేవు. ఉన్నను నేటివరకు వానికి స్వక్షేత్ర ఉచ్చస్థానములు స్థిరపరచుటకు నేసిద్ధాంతియు దృఢప్రయత్నమును చేయలేదు. గనుక రాముని పుట్టుకనాటికి రవి, చంద్ర, బుధ, రాహు, కేతు గ్రహము లుచ్చస్థానమునందు లేకపో వుట స్పష్టము. ఇంకను కుజ, గురు, శుక్ర, శని, యను 4 గ్రహములే యుచ్చస్థానముల నుండురు. గురుడు కర్కాటకమునం దుండుటయు, వానితో చంద్రుడు కలసినటులను కలదు గాన, చంద్రుడు పునర్వసులో $\frac{3}{4}$ భాగము దాటియుండెను. ఈసంగతి సూర్యుడు మేషములో లేనట్టుల మిక్కిలి దృఢపరచుచున్నది. వ్యాఖ్యాతలుకూడ దీనినంతగ పరిశీలించక రవి, కుజ, గురు, శుక్ర శనిగ్రహము లుచ్చస్థితియం దుండినటుల వ్రాసిరి. కాని పైని నేను వ్రాసినసంగతులనుబట్టి రవికి ఉచ్చస్థితి సంభవింపలేదు. నక్షత్రములకు వృద్ధి కలిగిన దని తలంచినను, అష్టమినాడు పునర్వసు వచ్చును గాని నవమినాడు 10 గంటలకే పునర్వసులో $\frac{3}{4}$ భాగములు భుక్తి కాదు. తిథులకు నక్షత్రమును నక్షత్రములకు వృద్ధియు సంభవించినను పునర్వసు ప్రవేశించుట కష్టము. ప్రవే

శించినను పునర్వసులో 3 పాదములు గతించుట మిక్కిలి యసంభవము గాన, ఈజాతకమునుగురించి వ్రాసినశ్లోకము లసందర్భముగ నున్నవి. రామాయణము పాణినికాలమునకే రచియింపబడినటుల నిదర్శనము కలదు. పాణిని క్రీ॥ పూ॥ 12 వ శతాబ్దములోనుండినటుల ప్రతీతి కలదు. గాన రామాయణము ఇప్పటికి 3 వేలసం॥రముల క్రితమే పుట్టియున్నది. కొందరనినటుల రామాయణములోని కొంతభాగ మిటీవల కల్పింపబడిన ప్రక్షిప్తశ్లోకములు, వాకల్పితగ్రంథములోని వేమో? పాణినినాటికి చైత్రాదిమాసములు నక్షత్రములు రాసులు గ్రహములు ఫలితజ్యోతిషము పుట్టియున్నది. ఫలితజ్యోతిషమును గురించి విధివిరామము లేకుండగ నొకలేఖరి ముందాంధ్రపత్రికలోను ఇటీవల సుదర్శనీపత్రికలోను వ్రాయుచున్నాడు. గాని కృష్ణయజుర్వేద తైత్తిరీయబ్రాహ్మణము మొదటియష్టకం "అగ్నేః కృత్తికాః", యనుపన్నములోను ఆపస్తంబుడు గృహ్యసూత్రములలోను, వివాహాదికార్యములకు శుభకాలనక్షత్రాది నియమమును చేసియున్నారు. నక్షత్రాదినిశ్చయమే గాక వానిఫలితమునుకూడ వ్రాసియున్నారు. కాన జ్యోతిష మబద్ధమైనను సుబద్ధమైనను మాకు దానితో పని లేదు. కాని మనయార్యులు ఫలితజ్యోతిషమునందు నమ్మకము కలవా రని మున్మాటికి చెప్పగలము. ఫలితజ్యోతిషము యవనులనుండి వచ్చిన దనుట నమ్మకము లేని సంగతి. అట్లు వచ్చినను స్వల్పసంగతులుగా నుండును. చూడుడు. ఆపస్తంబగృహ్యసూత్రములలో "మఖాభిరావోగృహ్యంతే యంకామయేత దుహితరం ప్రియాస్యామితి తాంనిష్ట్యాయాందద్యాత్." తా॥ ఆర్ష వివాహమును మఖానక్షత్రములో చేయవలెను. ఎవడు తనకుమార్తెను పెనిమిటికి మిక్కిలియిష్టము కలదానినిగా చేయ గోరునో, అట్టివాడు స్వాతీనక్షత్రములో వివాహమును చేయవలెను. ఇట్టివి పెక్కులు కలవు. పూర్వకాలమునం దుత్తరాషాఢానక్షత్రమును వదలి చంద్రుడు శ్రవణానక్షత్రమునకు ప్రవేశించుకాలములో శత్రువులను దేవతలు జయించిరట. దానికే అభిజిత్ అని పేరు. అభిజిత్ అనగా అంతటను జయము కలనక్షత్ర మట. దాని ననుసరించియే ఆకాలమున అనగా విజయదశమినాడు మనపూర్వరాజులు దండయాత్రను చేయుచుండెడివారు.

ఇట్టికథలు బ్రాహ్మణములలో పెక్కులు కలవు. పైని నేను జ్యోతిషము నిమిత్తము వ్రాసినయుదాహరణములు పూర్వకాలమునందును ఫలితజ్యోతిషము కల దనియే గాని దాని నిపుడు నమ్మి చదువరుల నందరిని చీటికిమాటికి ముహూర్తలగ్నబలములను చూడ మని కాదు. రామాయణము రచియింపబడినకాలములో జ్యోతిషము కలదుగాని యిప్పటివలె జాతకగ్రంథములు ప్రబలలేదు. కాన రాముని జాతకసంబంధ మగుశ్లోకము లిటీవల జ్యోతిశ్శాస్త్రాభిజ్ఞులచే కల్పింపబడెనా యని తోచెడిని. లేకుండిన చైత్రశుద్ధనవమినాటికి సమానముగా రాని పునర్వసూనక్షత్రము మేషరవుల నెటుల కల్పించును? ఈశ్లోకములను కల్పించిన జ్యోతిష్కుడు సిద్ధాంతభాగము నెఱుగనివాడై యుండును. 5 గ్రహము లుచ్చస్థితిలో నుండిన చక్రవర్తి యగుననెడి పిచ్చినమ్మకముచేతను అట్టివి బృహజ్జాతకాది గ్రంథములను, రఘువంశమునందలి రఘుమహారాజు పుట్టినపుడు వర్ణించిన కాళిదాసవర్ణనమును, ననుసరించి యిటీవల నేకవియో దీర్ఘదృష్టి లేక కల్పించియుండును. పైశ్లోకములకు వ్యాఖ్యాతలును 'శతాంధాఃకూపంపిశంతి' యనునటుల వ్యాఖ్యానమును కూడ వ్రాసిరి. కాని పైని నేను చెప్పిన శంకను పరిశీలించలేదు. పైని నేను వ్రాసిన సంగతులనుబట్టి రామాయణమునందును తద్వ్యాఖ్యాతలయందును గౌరవములేనివాడ నని గాని, వ్యాఖ్యాతలు తెలివితక్కువవా రని గాని నాతాత్పర్యము కాదు. నాకు తోచిన సంగతులను వ్రాసితిని. తప్పులుండిన నుండవచ్చు. వానిని విమర్శకులు విమర్శింతురుగాక. 5 గ్రహము లుచ్చస్థితి నుండిన చక్రవర్తియగు నని చదువరులకు నమ్మక ముండిన రాజమహేంద్రవరములో దేవళ్ల జోగయ్యగారికుమారునిజాతకమును పరిశీలింతురుగాక. రామునిగుఱించినవిశేషములను నాకు తోచినవి ముందు వ్రాయగలను.

---

# అరుంధతి.

చ. పరమమునీంద్రవంద్యుఁ డయి పద్మజునందనుఁ డై ప్రభావపుం
గరిమను దండ్రియంతటిప్రశస్తి వహించినవాఁడు నై యశ
స్కరు లగుసూర్యవంశమహీకాంతుల కెల్లఁ బురోహితుండు నై
పరగెడునవ్వశిష్ఠమునివర్యుఁడు నిన్ను వరించి ప్రీతితోఁ
బరిణయ మై తరించెనఁట! భాగ్యము గాదె! యరుంధతీసతీ!

ఉ. పుట్టుకచేత నీకు జనపూజ్యత నుంతయు లేకయుండినన్
బుట్టిననాఁటనుండియు నపూర్వగుణంబుల కెల్లఁ బుట్ట వై
పట్టయి మేటివిద్యలకు భాసురబుద్ధికి, నవ్వశిష్ఠుఁ జే
పట్టి సతీవతంసములు భక్తిమెయిన్ జయవెట్టఁ గీర్తికిన్
బట్టముఁగట్టుకొంటివి సెబాసు! సెబా సిది యెంతవింత! యె
ప్పట్టున దైన్యహైన్యములఁ బొల్పడి డీల్పడుమాలజాతిలోఁ
బుట్టుట యేడ? స్వచ్ఛ మగుభూసురవంశము మెట్టు టేడ? పే
పుట్టములున్ సువర్ణమణిభూషణముల్ మదిఁ గోర కెప్పుడున్
బొట్టను బూడ్చుటే తనువుఁ బొందుటకున్ ఫల మంచు నెంచకే
పట్టినపాణినాయకునిఁ బాయక ఛాయగతిన్ వెలంగి నీ
పట్టినదీక్ష నెంతఁటిప్రభావముఁ గల్గి రహించ్చి మించి యే
పట్టుపలన్ వహించితివొ? బాముల నెన్ని సహించి తిప్పలన్
బెట్టెడువారి నోర్చితివొ? పేర్చితివో జగదేకశూరతన్?
బుట్టుక యెట్టి దైనను సుబుద్ధులు గల్గినవారె కీర్తికిన్
బట్టనికోట లౌదు రని పేర్మినిఁ గూర్మినిఁ జాటి తింక నీ
పుట్టువు సార్థకం బగుమఁ బోల్చు వహించె నరుంధతీసతీ!

చ. సతులమహత్త్వ మారయఁగ శారదపుత్త్రుఁడు నారదుండు దాఁ
"గుతుకము మీఱఁగా నినుపగుండ్లు తినన్ మనసయ్యె వీని మీ
చతురతతోడ మెత్త నగుచాడ్పునఁ జేసి యొసంగుఁ" డంచు నం
చితగతి ముజ్జగంబులఁ బ్రసిద్ధి వహించి రహించుసత్పతి
వ్రతలను వేడఁగా, నతనిపల్కుల కుల్లసమాడి నవ్వ, నా
యతివల వీడి నీకడకు నల్లన వచ్చి యుదంత మెల్ల నీ
కతివినయంబునన్ దెలుప నాతనికిన్ జెలువవ్వ నవ్వి "యో
యతివర! నిన్ను బోలినమహాత్ములు మమ్ముఁ బరీక్ష సేయఁగా
మతిఁ దలపోయ నిల్వఁగ సమర్థత గల్గునె మాకు నైన నీ
వతులతపఃపరాయణుఁడ వాగమవేదివి సత్యతత్త్వపం
డితుఁడ వమోఘవాఙ్నిధివి దివ్యవర్ధుండవు నీదువాక్యముల్
వితథము గావు గావునఁ బ్రవీణత చాలనిదాన నైన నీ
కుతుకముఁ దీర్ప నొల్ల ననఁగూడదు గాన స్వశక్తిఁ దప్పకే
యతనముఁ జేసి చూతు" నని యల్లనఁ బల్కి సభక్తికంబుగాఁ
బతిపదపద్మముల్ హృదయపద్మమునన్ నెలకొల్పి మాని క
ద్భుత మెదవంగ మాయ యని తోఁప నిలింపులు గుంపు లౌచు నా
యతమతి సంస్తుతింపఁగ నయశ్శకలంబుల మెత్తఁజేసి యా
తతమహిమంబుఁ జూపినకృతార్థచరిత్రవు, నారులందు నీ
జతయగువారలుం గలరె! సాధ్వీమతల్లిరో! యిట్టినిన్ను నీ
ప్రతిభను నీమహత్త్వమును బల్కఁ దరంబె! యరుంధతీసతీ!

ఉ. కాలము చేరునైనపుడు కానఁగరావఁట మర్త్యకోటికీ
మేలిరహస్యమున్ దెలిసి మిక్కిలిలోభతఁ గామలోలతన్
గాలముఁ బుచ్చునట్టిజనకాండము మేల్కొని మున్నొకింతయున్
శీలములేమి లోఁదలఁచి చింతిలి ధర్మపథంబుఁ ద్రొక్కి యు
ద్వేలభవంబులన్ దొలఁచి దివ్యపదంబును జెందుచుండు, రీ
మేలు ప్రపంచకంబున కమేయదయామతి వై యొనర్చి తే
స్త్రీలకు నందరాక విలసిల్లెడుపుణ్యముఁ గాంచుచుంటి, మే
ల్మే లిఁక నిన్ను బోల్గరితమిన్నలఁ గాన మరుంధతీసతీ!

చ. పరమసతీమతల్లులను బావనవృత్తుల మేలుబంతి వై
పరగుట నీదుదర్శనము భాగ్యకరంబు శుభప్రదంబుగాఁ
గరమును నమ్మియుండుటను గాదె జగజ్జను లెల్లరున్ వధూ
వరులవివాహవేళల నవశ్యము నీదగుదర్శనంబు సా
దరమునఁ జేయఁ జేయుదురు తప్పక మానిను లెల్ల నిన్నెదన్
గరిమను మార్గదర్శినిగఁ గాంచుచు నిత్యము వర్తనంబు భా
సురతరలీల దిద్దుకొనుచున్ మనుచుండిన దేశమందు నీ
సరిసతు లెందఱో వెలసి సద్యశ మందరె? నీతి యెల్లెడన్
వఱలదె? వంశవర్ధనులు భవ్యగుణాకరు లైనవందనుల్.
నెఱి నుదయించి భాగ్యమున నింపరె పెంపరె జన్మభూమి? నీ
చరితము నెల్లయున్ జదివి సారము నెల్ల గ్రహించి నీవలెన్
దరలక ధాత్రి నున్నతపదంబు వహింతురు గాక! భారతుల్
మెఱసి కులంబుకన్న గుణమే కడుమేలు, సుజాతికన్న మే
ల్తరము సునీతి యన్ననుడులన్ మననం బొనరించి విద్యలన్
మఱవక గారవించి తగుమన్ననలన్ జరియింత్రుగాక! స
ద్గురు లయి ధాత్రికిన్ శుభము గూర్తురు గాక! యరుంధతీసతీ!
చ. కటకట! సాధ్విరత్నమవు జ్ఞాననిధానమవున్ జగన్నుతో
త్కటమహిమప్రదీపితవు ధన్యచరిత్రవు నైన నిన్ను బోల్
కుటిలకచాశిరోమణులకున్ జనికారణ మైననీకులం
బటుతట మై వినీచులకు నజ్ఞులకున్ మలినాంగకోటికిన్
గుటిలులకున్ నివాస మయి క్రూరఁపుదీనత కాలవాల మై
పటుతరనీతిహీన మయి పాపచయంబులకూప మై విశం
కటగతి ఘోరరోగవినికాయము తాండవ మాడి సమ్మదా
గ్భటి విహరింప నా నటనరంగము నై నశియించె నయ్యయో!
యెటువలె దీనికిన్ మరల నెప్పటియున్నతి వచ్చు? నెట్టు లీ
కటికిదరిద్ర మీకులము గాసిలఁజేయుట మాను? నెప్పు డీ
తటతట మాని శాంతి మెయిఁ దాము సుఖింతురు దేశభక్తు? లా

# మానవసేవ

సీ. కడలేనియజ్ఞానజలధి దాటెడినావ, భావింప మానవసేవ సూవె
సదమలగుణరత్నసమితిఁ గూర్చనకోశ, భావింప మానవసేవ సూవె
నిర్వాణనగరికి నిర్మలం బగుదోవ, భావింప మానవసేవ సూవె
నిఖిలవిద్యాధరణీరుహంబులచేవ, భావింప మానవసేవ సూవె

గీ. ముదము లొదవించుమన్వంపుబువ్వతీవ, అఖిలసుఖముల కాకరమైనకోవ
దేశపరమేశసేవలఁ దెల్పుతోవ, చింతసేయంగ మానవసేవ సూవె.

సీ. దేశాభివృద్ధికి దివ్యసాధన మేది? భావింప మానవసేవ కాదె!
పరమాత్ముఁ దెలిపెడిభవ్యసాధన మేది? భావింప మానవసేవ కాదె!
విద్యల నెలకొల్పువిమలసాధన మేది? భావింప మానవసేవ కాదె!
భాగ్యంబు లొనగూర్చుపరమసాధన మేది? భావింప మానవసేవ కాదె!

గీ. ఐకమత్యంబు ప్రబలించునట్టి దేది? ప్రజల నన్యోన్యమైత్రిని పఱచు నేది?
నిఖిలమతసామరస్యంబు నెఱపు నేది? చింతసేయంగ మానవసేవ కాదె?

సీ. రాజ్యాధికారులై ప్రజల నేలెడివారు, పరుల సేవించుచు బ్రతుకువారు
అతిభోగభాగ్యంబు లనుభవించెడువారు, తిరిప మెత్తుచు నూరఁ దిరుగువారు
విజ్ఞానవేత్తలై వెలయుచుండెడివారు, కాయకష్టంబున గడపువారు
యత్యాశ్రమముఁ బూని యలరుచుండెడివారు, సంసారయాత్రను జరపువారు

గీ. ఆర్య క్రైస్తవ బౌద్ధ మహమ్మదీయ, వివిధమతములఁ జేపట్టి వెలయువారు
స్త్రీలు, పురుషులు, వృద్ధులు, బాలకులును, సేయఁ దగినది మానవసేవ కాదె!

సీ. క్రూరదురాచారఘోరకాంతారంబు భస్మీకృతముఁ జేయుపావకంబు,
అజ్ఞాన మనియెడియంధకారంబును సదమదంబుగఁ జేయుచందమామ,
దారిద్ర్య మనియెడిఘోరాధరంబును దూరంబుగాఁ దోలుమారుతంబు,
వర్ణభేదంబు లన్ పర్వతపంక్తుల గులుగుల్లగాఁ జేయుకులిశధార,
స్వార్థపారీణతావ్యాధి కౌషధంబు, సోమరితనంబునకు పెద్దసుత్తిపెట్టు
కష్టవారాశి దాటించునట్టినావ, జగతి మానవసేవకు సాటి గలదె?

# భారతోదయము

## ముఖపత్రప్రతిమాభివర్ణన.

సీ. ప్రకృతి పరిశ్రమ వ్యవసాయ చిత్రలేఖనములు గాఢనిద్రను వహించె;
వాణిజ్య మొక్కింత త్రాణఁ జెందిన దయ్యుఁ, బశ్చిమదిక్కునఁ బరపెఁ జూడ్కి;
సంగీత మిప్పుడ సగము మేల్కాంచియుఁ, గనుదమ్ముల నులుముకొనుచునుండె;
భాగ్యదేవత దన్ను బాయ లేకుండియు, విధివశంబునఁ జేసి విడిచి చనియె;

గీ. తనదు కళ లిట్లు పరవశత్వంబు జెంది
కాంతిహీనంబులై యుండఁ గాంచి, "యకట!
యెట్టి దురవస్థ లొగిఁ జుట్టుముట్టె" ననుచు
భరతమాత కరంబును పరితపించి,

గీ. "అల్లదే! నాదుపాలి భాగ్యంపులక్ష్మి
కరుణఁ దొగోసి నను బాసి యరుగుచుండె,
ఇదిక్కిఁ కెవ్వరు నా కిప్డు తెరువు జూప?"
ననుచు నిట్టూర్పు విడుచుచు వనరుచుండె.

గీ. బ్రహ్మమత మను పుత్రికారత్న మంత
జననిమ్రోలకుఁ జనుదెంచి చనవు మెఱయ
"మాతరో! నీదు తనయులు మత్సరంబు
బూనుటను గాదె యీపాట్లు బొదలె నీకు"

గీ. ననుచు, మతభేదముల చేతఁ, బెగులాడు
నార్య క్రైస్తవ పార్సి మహమ్మదీయ
నిఖిలజనులకు సఖ్యంబు నెఱపుచుండ,
"నైకమత్యము ప్రేమయు నలరుగాత"

గీ. మంచు ఋషి యొక్కఁ డాశీర్వదించుచుండ,
దివిని 'మానవసేవ' యన్ దివిజకాంత
కుసుమమాలిక సద్భక్తి నొసగుచుండ,
ప్రవిమలానందమూనఁ దేలె భరతమాత.